ప్రజాశక్తి

బుధవారం 6 నవంబర్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పట్టభద్రుల ఓటర్ల నమోదుకు నేడు ముగింపు

- ఉమ్మడి జిల్లాల పరిధిలో 2.26 లక్షల మంది చేరిక
- 2019లో 2.50 లక్షల మంది నమోదు
- ఈ ఏడాది ఇదే స్థాయిలో చేర్పులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటర్ల నమోదు ప్రక్రియ బుధవారం సాయంత్రంతో ముగియనుంది. రెండు ఉమ్మడి జిల్లాల పరిధిలో మంగళవారం సాయంత్రం వరకు 2,26,104 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరిలో 2,18,436 మంది ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోగా 7668 మంది ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించారు. 2019లో జరిగిన ఎన్నికల్లో దాదాపు 2.50 లక్షల మంది ఓటర్లు నమోదు కాగా ఈసారి కూడా అదే స్థాయిలో ఓటర్ల నమోదు జరుగుతుందని భావిస్తున్నారు. ప్రధాన పోటీదారులుగా ఉన్న కెఎస్ లక్ష్మణరావు (పిడిఎఫ్), ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ (కూటమి), పి.గౌతంరెడ్డి (వైసిపి)ల తరుపున వారి అనుచరులు, పార్టీల కార్యకర్తలు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి దాదాపు 40 రోజులుగా ఓటర్ల నమోదుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. పట్టభద్రులుగా ఉండి ఓటరుగా నమోదు చేసుకున్న వారి ధ్రువపత్రాల పరిశీలన ఇప్పటికే ప్రారంభమైంది. పరిశీలన తరువాత ఈనెల 23న డ్రాఫ్ట నోటిఫికేషన్ జారీ చేస్తారు.

హైకోర్టు వద్ద ఐలు ఆధ్వర్యంలో ఓట్ల నమోదు

పట్టభద్రుల ఓటర్ల నమోదు వివరాలు

జిల్లా	ఆన్‌లైన్ దరఖాస్తులు	ఆఫ్‌లైన్
బాపట్ల	16,150	232
ఏలూరు	9,367	615
గుంటూరు	74,316	438
కృష్ణా	36,026	2536
ఎన్‌టిఆర్	43910	2409
పల్నాడు	38,667	1438
మొత్తం	2,18,436	7668

డిసెంబరు 9 వరకు అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు చేపడతారు. డిసెంబరు 30న తుది జాబితా ప్రచురిస్తారు.

2021 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులైన వారి నుంచి ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. 2019 ఎన్నికల్లో 2.50 లక్షల మంది ఓటర్లుగా నమోదు అయినందున ఈసారి 3.50 లక్షల మంది చేరేలా ప్రయత్నిస్తామని జిల్లా అధికారులు ప్రకటించినా ఆ స్థాయిలో పట్టభద్రుల నుంచి స్పందన రాలేదు. జిల్లాల పునర్విభజన తరువాత కొత్త జిల్లాల ప్రాతిపదికన నమోదు ప్రక్రియను సంబంధిత రెవెన్యూ అధికారులు పరిశీలిస్తున్నారు. అత్యధికంగా గుంటూరు జిల్లాలో 74,754 మంది, ఎన్‌టిఆర్ జిల్లాలో 46,319 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. పల్నాడు జిల్లాలో 40,105, కృష్ణా జిల్లాలో 38,562 మంది నమోదు చేసుకున్నారు. ఏలూరు జిల్లా పరిధిలోని నూజివీడు, కైకలూరు నియోజకవర్గాలలో 9982, బాపట్ల జిల్లా పరిధిలోని బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల

2లో

మోసపోయిన వారికి అండగా ఉంటా

- ఫ్యాక్టరీ పేరుతో రైతుల భూములు లాక్కుని అమ్ముకున్నారు
- ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్
- 'సరస్వతి' భూములను ఎమ్మెల్యేతో కలిసి పరిశీలన

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

సరస్వతి పవర్ ప్లాంట్ కోరకు భూములిచ్చి మోసపోయిన రైతులకు అండగా ఉంటానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరంలోని సరస్వతి పవర్ ప్లాంట్ భూములను పవన్‌కల్యాణ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించి అందులో రైతుల పిల్లలకు ఉద్యోగాలిస్తామని అప్పటి సిఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చెప్పారని, ఆ మొత్తం భూమిలో 86 శాతం మాజీ సిఎం జగన్‌దేనని అన్నారు. ఏళ్లు గడుస్తున్నా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టకపోగా ఆ భూములను ఇష్టారీతిని అమ్ముకున్నారని అన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి స్పీకర్ కోడెల శివప్రసాదరావు అప్పటి అసెంబ్లీ ఫర్నిచర్ ప్రభుత్వ కార్యాలయంలో పెట్టేందుకు వీల్లేక బంధువుల ఇంట్లో ఉంచగా దాన్ని దొంగతనంగా సృష్టించి, ఆత్మహత్య చేసుకునేలా మనోవేదనకు గురిచేశారని అన్నారు. మరి వందల ఎకరాలను దోచుకుని అన్యక్రాంతం చేసిన జగన్ ఏమవుతారని ప్రశ్నించారు.

2లో

ఏసీబీకి పట్టుబడ్డ విఆర్ఓ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి : పట్టాదారు పాసుపుస్తకం కోసం మహిళా రైతు నుంచి రూ.2 లక్షలు డిమాండ్ చేసిన విఆర్ఒను ఎసిబి అధికారులు మంగళవారం పట్టుకున్నారు. గుంటూరు నగర శివారు అంకిరెడ్డిపాలేనికి చెందిన చెరుకూరి ప్రమీల ఫిర్యాదు మేరకు వీఆర్వో షేక్ హసీనాపై మంగళవారం ఎసిబి అధికారులు దాడి చేశారు. వెంగళాయపాలెంలో రెండు సచివాలయాలకు ఇన్‌ఛార్జి విఆర్‌వోగా హసీనా వ్యవహరిస్తున్నారు. పాస్ పుస్తకం మంజూరు చేయాలంటే రూ.2 లక్షలు ఇవ్వాలని ప్రమీలను విఆర్ఒ డిమాండ్ చేశారు. ఆమె నుంచి డబ్బు తీసుకుంటుండగా ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. హసీనా కొంత కాలంగా ఇదే రీతిలో అవినీతికి పాల్పడుతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నా జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదు. గతంలో మంగళగిరి ప్రాంతంలో రూ.5 కోట్ల విలువైన భూ వివాదంలో కూడా హసీనా భారీగా డబ్బు తీసుకున్నట్టు ఎసిబి అధికారుల దృష్టికి వెళ్లడంతో ప్రమీల ఇచ్చిన ఫిర్యాదుపై వెంటనే స్పందించారని తెలిసింది.

హామీల అమలు కోసం మరో ఉద్యమం

26న కలెక్టరేట్ వద్ద రైతు, కార్మికుల మహాధర్నా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతుల, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 26న పల్నాడు కలెక్టరేట్ వద్ద మహాధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర కోశాధికారి వై.కేశవరావు పిలుపునిచ్చారు. నరసరావుపేట పట్టణం ఏంజెల్ టాకీస్ వద్దగల అవ్వారు భావన్నారాయణ భవన్‌లో రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, ప్రజాసంఘాల జిల్లా సమన్వయ సమితి సన్నాహక సమావేశం మంగళవారం జరిగింది. కేశవరావు మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా నాలుగేళ్ల క్రితం నవంబర్ 26న చారిత్రాత్మకమైన రైతు ఉద్యమం ప్రారంభమైందని, కార్మికోద్యమ సహకారంతో 540 రైతు

సమావేశంలో మాట్లాడుతున్న వై.కేశవరావు

2లో

మైక్రో ఒత్తిడికి ఊరి నుండి పరారీ

వాయిదా డబ్బుల కోసం ఇళ్లెదుట తిష్టేస్తున్న ఫైనాన్స్ సిబ్బంది

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రజల్ని అప్పుల ఊబిలో కూరుస్తున్న మైక్రో ఫైనాన్స్ సంస్థలు మరో అడుగు ముందుకేసి మహిళలను వెంటాడుతున్నాయి. ఈ వేధింపులను తట్టుకోలేని పలువురు ఊళ్లను వదిలి ఇతర ప్రాంతాలకు పారిపోతున్నారు. సిందుజా మైక్రో క్రెడిట్ చెందిన ఫైనాన్స్ కంపెనీ వారు నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులోని మాబునగర్ కాలనీకి చెందిన 10 మంది మహిళలను ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి ఒక్కొక్కరికి రూ.40 వేల చొప్పున గత మార్చిలో రుణమిచ్చారు. ఆ తర్వాతి నుండి నెలకు రూ.రెండు వేలు చొప్పున వసూలు చేస్తున్నారు.

అయితే పనుల్లేక కొంతమంది మహిళలు నిర్ణీత

2లో

డబ్బుల కోసం ఇంటి వద్ద కుర్చున్న మైక్రో ఫైనాన్స్ సిబ్బంది

మాట్లాడుతున్న రమాదేవి

ఎసిసి కార్మికులకు న్యాయం చేయండి

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి

వార్త మెయిన్‌లో

ఆర్ఆర్ఎస్ఎం ఇన్‌ఫ్రాకు జాతీయ రహదారి పనులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కొండమోడు - పేరేచర్ల జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం నిధులు విడుదల చేయగా తాజాగా ఆ పనులను ఆర్ఆర్ఎస్ఎం ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ దక్కించుకుంది. 4 వరసల జాతీయ రహదారి (ఎన్ హెచ్ -167 ఏజీ)గా విస్తరణకు నిర్మాణ బాధ్యతలను ఆర్ఆర్ఎస్ఎం ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ పనులు చేపట్టనుంది. ఇందుకు ఆమోదం తెలుపుతూ కేంద్ర రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులను జారీ చేసింది. నిర్మాణంలో ఈ కంపెనీ వారు కేంద్రం ముందు పెట్టిన బిడ్ ధర రూ.556 కోట్లను కేంద్ర మంత్రిత్వ శాఖ ఆమోదించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు కృతజ్ఞతలు తెలిపారు.

ఆ స్థలాల క్రయవిక్రయాలు చెల్లవు

వంద రోజుల్లో 316 ఇళ్లు పూర్తి చేయాలి : పీడీ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

పేదలకు గత ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో ఇళ్లను మార్చిలోపు కట్టుకునేలా చూడాలని అధికారులకు గృహ నిర్మాణ శాఖ పీడీ జెవిఎస్ఆర్‌కెవి ప్రసాద్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులోని లే అవుట్‌ను ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షించారు. మండలం మొత్తం మీద వంద రోజుల్లో 316 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించాలన్నారు. వీటిల్లో ఇప్పటికే శ్లాబ్ వేసి పెయింట్ వేయాల్సినవి 90 ఉండగా మిగిలినవి బేస్‌మెంట్ స్థాయిలో ఉన్నాయని చెప్పారు. ఇంటి నిర్మాణానికి డ్వాక్రా మహిళలకు గతంలో ఉన్న రూ.30 వేల రుణ పరిమితిని రూ.లక్షకు పెంచినట్లు చెప్పారు. ఇచ్చిన స్థలాలను లబ్ధిదార్లు వినియోగించుకోవాలనేగాని క్రయవిక్రయాలు చేస్తే అవి చెల్లవని విలేకర్ల ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నడింపాలెం పంచాయతీ లే అవుట్‌కు వెళ్లేందుకు కనీసం రోడ్డు లేదని చెప్పగా వచ్చేవారం పరిశీలిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శివపార్వతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఓటు కోసం 1711 దరఖాస్తులు

ప్రజాశక్తి - తాడికొండ : ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఓటు హక్కు కోసం 1711 దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ నాసరయ్య మంగళవారం తెలిపారు. ఇంకా అర్హులెవరైనా ఉంటే బుధవారం సాయంత్రం 5 గంటల్లోపు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

కాల్‌సెంటర్ పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి - మంగళగిరి : ప్రజా సమస్యల పరిష్కార దష్ట్యా నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ల పోస్టర్లను కమిషనర్ అలీంబాషా మంగళవారం ఆవిష్కరించారు. నగర ప్రజలు తమ తమ పరిధిలోని సమస్యల పరిష్కార చర్యల నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రత్యేక కాల్ సెంటర్ : 7093912653, 08645-295192 నంబర్లకు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఇ శ్రీనివాసరావు, అడిషనల్ కమిషనర్ కె.శకుంతల, డిప్యూటి కమిషనర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

'చారల పిల్లి' కథల్లో వర్తమాన భారతం

ప్రజాశక్తి - తాడేపల్లి

కథా రచయిత వేంపల్లి షరీఫ్ రచించిన 'చారల పిల్లి' కథల సంపుటిని పుట్టుమచ్చ కవి ఖాదర్ మొహియుద్దీన్ ఆవిష్కరించారు. విజయవాడ బందర్ రోడ్‌లోని కన్వెన్షన్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో ఖాదర్ మొహియుద్దీన్ మాట్లాడుతూ 90వ దశకంలో ముస్లిమ్ కథా సాహిత్యం విస్తృతంగా మొదలైందన్నారు. ముస్లిముల సామాజిక జీవనంలోని సంఘర్షణను, వెనుకబాటుతనాన్ని చిత్రిస్తూ అనేక కథలు వచ్చాయని, రెండు దశాబ్దాల కాలంలో షరీఫ్ ప్రాంతీయ జీవన అస్తిత్వంతో పాటు ముస్లిమ్ సమాజపు జీవన చిత్రాన్ని కూడా కథలుగా మలుస్తూ వచ్చారని చెప్పారు. చారల పిల్లి కథల సంపుటిలో వర్తమాన భారతదేశ సమాజ చలనంలోని వైరుధ్యాలను ప్రధానంగా ముస్లిమ్ సమాజంపై జరుగుతున్న సాంస్కృతిక దాడితోపాటు ముస్లిమ్ కుటుంబాలలోని పేదరికాన్ని, అసమానతలను, కుటుంబ సంబంధాలను చిత్రీకరించారని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన కథారచయిత కాట్రగడ్డ మాట్లాడుతూ భారత సమాజం ఉక్కపోతకు గురవుతోందని, ఏకత్వంలో భిన్నత్వానికి కాలం చెల్లిందని, ఈ విషయం వేంపల్లి షరీఫ్ కథల్లో వ్యక్తమైందని విశదీకరించారు. ప్రజాస్వామ్య రచయిత్రుల వేదిక కన్వీనర్, కథా రచయిత్రి కె.ఎన్ మల్లేశ్వరి కథలను విశ్లేషిస్తూ షరీఫ్ ఇప్పటికి మూడు కథా సంపుటులను వెలువరించారని ఆ కథల పరిణామ క్రమాన్ని ఒకచోట చేరిస్తే రెండు దశాబ్దాల భారతీయ జీవన సంస్కృతికి సంబంధించిన పరంపర కనిపిస్తుందన్నారు. షరీఫ్ కథల్లో భారతీయ సమాజం, మనుషుల మానసిక స్పందనలు కనిపిస్తాయని అన్నారు. తాజా కథలు ముస్లిమ్ సామాజిక జీవనం మాత్రమే కాదని, అల్ప సంఖ్యాకుల జీవన సంఘర్షణను వ్యక్తపరుస్తాయని విశ్లేషించారు. అనంతరం ఛాయా ప్రచురణల సంపాదకులు, విమర్శకులు అరుణాంక్ లత, కవి, విమర్శకులు అనిల్ డాని మాట్లాడారు. రచయిత వేంపల్లి షరీఫ్ మాట్లాడుతూ తనకు తెలిసిన జీవితాలను, పాత్రలను, ఘటనలను కథలుగా మలుస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో దర్పణం శ్రీనివాస్, వి.సత్యవతి, నండూరి రాజగోపాల్, జాన్సన్ చోరగుడి, ఎస్ దాని, గోల నారాయణరావు, విశ్వేశ్వరరావు తదితర సాహిత్యకారులు పాల్గొన్నారు.

మైక్రో ఒత్తిడికి ఊరి నుండి పరారీ

(మొదటి పేజీ తరువాయి)

సమయానికి వాయిదా డబ్బులు చెల్లించలేకపోతున్నారు. దీంతో ఫైనాన్స్ సంస్థ సిబ్బంది ఒత్తిళ్లు ఎక్కువవుతున్నాయి. ఇళ్లవద్దకు వచ్చి కూర్చుని డబ్బులిస్తేనే కదులుతామని పట్టుబడుతున్నారు. దీంతో బాధితులు తీవ్ర మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారు.

కోడలు ఊరు వదిలెల్లింది : పిక్కిలి సాలమ్మ

మా కోడలు సిందూజా మైక్రో క్రెడిట్ సంస్థ నుండి రూ.40 వేలు తీసుకుంది. డబ్బుల కోసం వారు ఒత్తిడి చేస్తుండడంతో అది తట్టుకోలేక ఊరు వదిలి వెళ్లారు. ఫైనాన్స్ వారు మాత్రం డబ్బులు కట్టాలని రోజూ మా ఇంటి వద్దే కుర్చీలేసుకుని కూర్చుంటున్నారు.

పట్టభద్రుల ఓటర్ల నమోదుకు నేడు ముగింపు

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలో 16,382 మంది నమోదు చేసుకున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షణలో తహశీల్దార్లు, ఆర్‌డివోలు, మునిసిపల్ అదనపు కమిషనర్లు దరఖాస్తుల పరిశీలన చేపట్టారు. కొన్ని ప్రాంతాల్లో టెన్తు, ఇంటర్ సర్టిఫికెట్లు తప్పని సరిగా ఉండాలన్న షరతు అమలు చేస్తున్నారు. నేరుగా డిగ్రీ సర్టిఫికెట్లు ఇస్తే కాదని కూడా షరతు పెడుతున్నట్టు పలువురు అధికార పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లగా టెన్తు, ఇంటర్‌తో సంబంధం లేకుండా 2021కి ముందు డిగ్రీ పూర్తయినట్టు ధ్రువపత్రాలు ఉంటే సరిపోతుందని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు ఎక్కువ మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు.

మోసపోయిన వారికి అండగా ఉంటా

(మొదటి పేజీ తరువాయి)

సరస్వతి పవర్ ప్లాంట్ కోసం వేమవరంలో 710 ఎకరాలు, చెన్నాయపాలెంలో 273 ఎకరాలు, పిన్నెలిలో 93.7 ఎకరాలు, తంగెడలో 107 ఎకరాలు ఇలా మొత్తంగా 1184 ఎకరాలు, చుక్కల భూమి కింద 77 ఎకరాలు ఉన్నాయన్నారు. 24 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమి వేమవరానికి చెందిన ఎస్సీల దగ్గర నుండి లాక్కున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం ఈ ప్రాంతంలోని యువతను భయాందోళనకు గురిచేసిందని, ఇప్పుడు పోలీసులు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. వారింకా అధికారంలో ఉన్నట్లు వైసిపి నాయకులు అనుకుంటున్నారని, ప్రజలను ఇబ్బందులు పెడితే చర్యలకు వెనకాడబోమని హెచ్చరించారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు, వారి కుటుంబ సభ్యులకు ఫ్యాక్టరీలో ఉద్యోగాలు ఏర్పాటు చేస్తామని చెప్పి చౌకగా భూములు కొనుగోలు చేసి ఫ్యాక్టరీ నిర్మించకుండా రూ.కోట్ల రూపాయలకు ఆ భూములు తాకట్టు పెట్టుకున్నారని విమర్శించారు. రైతులకు తెలియకుండా, వారి అనుమతి లేకుండా 550 ఎకరాల్లో మైనింగ్ లీజు అనుమతులు తీసుకున్నారని అన్నారు. భూములు తీసుకుని ఫ్యాక్టరీ నిర్మాణం చేపటడంలేదని రైతులు ప్రశ్నిస్తే నాటి మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనుచరులు ఈ ప్రాంతంలో బాంబులు, మారుణాధాయులతో వీరంగా చేశారన్నారు. ఆ సమయంలో రైతులకు అండంగా ఉన్నందుకు వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత నాపై తప్పుడు కేసులు పెట్టారని చెప్పారు. సరస్వతి ప్యాక్టరీ భూముల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయని, ఫ్యాక్టరీ నిర్మించకపోతే ఆ భూములను ప్రజలకు ఇవ్వాలని, లేకపోతే త్వరగా ఫ్యాక్టరీ నిర్మించి బాధిత రైతులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి కె.శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ సూరజ్, ఆర్‌డిఒ మురళీకృష్ణ, డిఎఫ్ఒ కృష్ణప్రియ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హామీల అమలు కోసం మరో ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

సంఘాలు పోరాటంలో భాగస్వామ్యం అయ్యాయని చెప్పారు. ఆ పోరాటంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి నల్ల చట్టాలను వెనక్కు తీసుకుందన్నారు. ఆ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయలేదని, దీంతో మరోసారి ఉద్యమాలకు సిద్ధమవ్వాలని చెప్పారు. 26న దేశవ్యాప్తంగా 500లకు పైగా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించాలని రైతు, కార్మిక, ప్రజాసంఘాలు పిలుపునిచ్చాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి ప్రసాద్ మాట్లాడుతూ నల్ల చట్టాలను దొడ్డిదారిని తెచ్చి వ్యవసాయ రంగ మొత్తాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టాలని కేంద్రం యత్నిస్తోందన్నారు. 36 మంది వీరుల ప్రాణ త్యాగ ఫలితంగా సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అప్పనంగా కార్పొరేట్ల పరం చేయాలని చూస్తోందని, ఈ చర్యలను కార్మికులు, రైతులు కలిసి తిప్పికొట్టాలని అన్నారు. రైతుసంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక ప్రజాసంఘాల సమన్వయంతో ప్రచార జాతాలు నిర్వహించి ప్రజలందరినీ చైతన్యవంతం చేయాలన్నారు. రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవపూడి రాము మాట్లాడుతూ పంటలకు మద్దతు ధరలు చట్టం చేయాలని, రైతులను రుణ విముక్తులను చేయాలని జరిగే ఉద్యమంలో అన్ని రంగా ప్రజలు కలిసి రావాలన్నారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు టి.ఆంజనేయులు, ఎన్.రాంబాబు, ఇ.గోపీచంద్, కె.రాంబాబు, మారుతీ వరప్రసాద్, ఎస్.ఆంజనేయులు నాయక్, గుంటూరు విజయ్‌కుమార్, కె.రామారావు, కె.రోశయ్య మాట్లాడారు. జి.బాలకృష్ణ, టి.బాబురావు, కె.హనుమంతరెడ్డి, సిలార్ మసూద్, డి.శివకుమారి, జి.మల్లేశ్వరి, టి.శ్రీను, పి.వెంకటేశ్వర్లు, యు.రంగయ్య, వి.వెంకట్, సైదా పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు చట్టాలపై అవగాహనే ఆయుధం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా సమాజంలో జరిగే అన్యాయాలపై ప్రజలను చైతన్యవంతులను చేయవచ్చని గుంటూరు జాగర్లమూడి చంద్రమౌళి కాలేజ్ ఆఫ్ లా ప్రిన్సిపల్ చిట్టినేని సుధాకరబాబు అన్నారు. నరసరావుపేట పట్టణం పాత పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లోని శ్రీ చైతన్య బాలికల జూనియర్ కళాశాలలో గుంటూరు జెకెసి కళాశాల, ఎఐఎస్ఎఫ్ సంయుక్తంగా న్యాయ విజ్ఞాన సదస్సు మంగళవారం నిర్వహించారు. సుధాకర్‌బాబు మాట్లాడుతూ మహిళా చట్టాలు, హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. నేరాల నివారణకు చట్టాలపై అవగాహన ఆయుధంలా ఉపయోగ పడుతుందన్నారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్‌లకు, సందేశాలకు స్పందించవద్దని సూచించారు. 14 ఏళ్ల లోపు పిల్లలందరూ పనికి వెళ్లకుండా బడిలోనే ఉండాలని, బాల్య వివాహాల నివారణకు చట్టం ఉందని చెప్పారు. ఇటీవల బాలికలపై అఘాయిత్యాలు పెరిగాయని మైనర్లపై వేధింపులకు పోక్సో చట్టం, పని చేసే ప్రాంతాల్లో మహిళపై వేధింపులు తదితర అంశాలకు సంబంధించిన చట్టాలపై వివరించారు. కార్యక్రమంలో లా కళాశాల ప్రతినిధులు త్రిపురం సురేంద్ర ప్రసాద్, కె.పుల్లారావు, పి.సాయిసింధు, కె.సరస్వతి సుధేష్ణ, చైతన్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, ఎఐఎస్ఎఫ్ నాయకులు నాగేశ్వరరావు, ఎం.మధు, డి.హేమంత్ కుమార్, షేక్.యాసిన్ పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న జెసి లా కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌బాబు

దేవదాయ ధర్మదాయశాఖ - ఆంధ్రప్రదేశ్



శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి దేవస్థానము

కోటప్పకొండ క్షేత్రము, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా.

సెల్ నెం. 8500602664

షార్ట్ సీల్డ్ టెండరు ప్రకటన

పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, కోటప్పకొండ క్షేత్రములో వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి దేవస్థానమునకు వ.నెం.1 ఐటమ్ నుండి 7 ఐటమ్‌లకు 5 నెలల కాల పరిమితికి (01-11-2024 నుండి 31-03-2025) లైసెన్సు హక్కులు పొందుటకు ఈ దిగువ ఉదహరించిన వివిధ ఐటములకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి కలిగిన వ్యక్తులు ది. 06-11-2024 నుండి సీల్డు టెండర్లు దేవస్థానము వారి నుండి కొనుగోలు చేసి దేవస్థానము వద్ద ఏర్పాటు చేసిన సీల్డ్ టెండరు బాక్సు ద్వారా సమర్పించవచ్చును.

సీల్డు టెండర్లు తేది : 06-11-2024 ఉదయం 10-00 గం.ల నుండి తేది : 13-11-2024 ఉదయం 10-00 గం.ల వరకు స్వీకరించబడి, తేది : 13-11-2024 ఉదయం 11-00 గం.లకు తెరువబడును.

వ. నెం.	ఐటము వివరములు	టెండరు ధరావత్తు రూ.	కాలపరిమితి / నిర్వహించు విధానము
1.	స్టేషనరి మరియు కంటింజెంట్ సామాన్లు వగైరా సప్లయ్ చేయుట	రూ.1,000/-	01-11-2024 నుండి 31-03-2025 వరకు (5 నెలల కాలము) సీల్డు టెండర్లు ద్వారా
2.	ప్రింటింగ్ (టిక్కెట్లు, పాస్‌లు, ఐడి కార్డులు, పాంప్లేట్స్ వగైరాలు)	రూ.1,000/-	
3.	ప్రింటింగ్ (సైన్‌బోర్డు, ఫ్లెక్సీలు వగైరాలు)	రూ.1000/-	
4.	వస్త్రములు వగైరాలు సప్లయ్ చేయుట	రూ.1000/-	
5.	ఎలక్ట్రికల్ సామాన్లు మరియు సామాగ్రి సప్లయ్ చేయుట	రూ.1000/-	
6.	ప్లబింగ్ సామాన్లు మరియు సామాగ్రి సప్లయ్ చేయుట	రూ.1000/-	
7.	కోతులు పట్టుట	రూ.1000/-	

కోటప్పకొండ
ది.05-11-2024

శ్రీ స్వామివారి సేవలో...
సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

కాజ టోల్‌గేట్ వద్ద తప్పిపోయిన ఇద్దరు చిన్నారులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం కాజా గ్రామ టోల్‌గేట్ వద్ద మంగళవారం ఉదయం ఇద్దరు

చిన్నపిల్లలను పోలీసులు గమనించారు. జాతీయ రహదారి టోల్గేట్ వద్ద తిరుగుతుండగా వారిని గురించి విచారించగా వారి పేర్లు షేక్ అస్లాం, ఆసియా అని తెలుపుతున్నారని రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ తెలిపారు. చిన్నారులు ఇద్దరు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో ఉన్నారు. చిన్నపిల్లల్ని విచారించాక వారిది విజయవాడని, గుంటూరు అని, వారి తల్లిదండ్రులు, షేక్ సలీం, జయ అని చెబుతున్నారు. వీరి ఆచూకీ తెలిసినవారు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తెలియజేయగలరని రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ తెలిపారు. రూరల్ ఎస్సై ఫోన్ నెంబర్ 8688831363 కి సంప్రదించ వలసి నదిగా తెలియజేశారు. తెలిసిన వారు పిల్లల తల్లిదండ్రులకు విషయాన్ని చెప్పాలన్నారు.

IN THE COURT OF THE HON'BLE X ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD
M.V.O.P. No. 125 of 2018

Between:
Shaik Ahmed S/o. Shaik Pashamiya ...Petitioner
And
Kesaboina Anasurya & others ...Respondents

To,
1. Kesaboina Anasurya W/o. Basava Lingaiah, Aged: Major Occ. Owner Lorry bearing No. AP-07TF8549, R/o. D. No. 1-104/1, Palavai Gate, Palavai Rentachintala, Guntur Dist AP 522 421. ...Respondent No.1
2. B. Devender Raju S/o. Kondal Rao, aged: Major, Occ. Driver of Lorry, bearing No. AP-07TF8549, R/o. D. No. 1-34, Palavai Railway Gate, Palavai Rentachintala, Guntur Dist AP 522 421.
...Respondent No.3

Please take notice that the above named petitioner filed above OP No. 125 of 2018 against you and other for compensation praying that the Hon'ble court for grant of compensation in favour of the petitioner, the Hon'ble court posted the above case on 27-11-2024 at 10-30 a.m. for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

// BY ORDER OF THE COURT //
S. JYOTHI,
Advocate R/o.
H. No. 16-10-174/1, Old Market,
Hyderabad. Mobile No.9247494470

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE (JUNIOR DIVISION):: GUNTUR
OS No:492/ 2019

Between:
State Bank of India, RACPC, Guntur, Rep.by its Manager -Recovery ....Plaintiff
And
Vireesha Chandra &Another ...Defendants

To.
D-1: Vireesha Chandra, D/o.Thomas Chandra,
D-2: Thomas Chandra, S/o. Joseph,
Both are R/o.#210-G, Railway Quarters, Railpet, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపనచేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 20-11-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:20-11-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: ONGOLE
A.R.C. No.02 /2021

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Chirala Branch, Rep. By it's Asst Divisional Manager, ...Disputant
AND
Kaki Prabhakar Rao, **& Others** ….Opponents

Notice to Opponents 1 to 6

1.Kaki Prabhakar Rao,S/o Subba Rao aged about 37 years, Occ: Andhra jyothi reporter, R/o: D.NO:43-39A, Vital Nagar, Perala,Chirala, Prakasam Dist. (Opponent-1)

2.Talluri Rosaiah. S/o Rosaiah, aged about 44 years, Occ: SGT MPUP School, Vijaya Nagar Colony, Perala, R/O: D.NO:2-28-15/1,Vital Nagar, Perala, Chirala, Prakasam Dist. (Opponent-2)

3.Yerramsetty Prasad, S/o Pedda Apparao, aged about 55 years, Occ: Sanitory Mastry, Bapatla. R/o: D.NO: 2-1-24, 2 nd Locality, Bapatla, Guntur Dist. (Opponent-3)

4.Talchuri Venkateswara Rao, S/o Tirupathaiah, ageda bout 50 years, Occ: Panchayath Secretary, Chirala Nagar Chirala. R/o: D.NO: 6-10-88/1, 14th Ward Sryngarapuram,Bapatla, Guntur Dist. (Opponent-4)

5.Kanaparthi Sailaja, W/o Chandra Sekhar Reddy, Aged about 45 years, Occ:KGB Vidyalayam, Vodaravu Special Officer, R/o: D.NO: 36-1-17, Emanipalem Street, 15th Ward, Ongole, Prakasam District. (Opponent-5)

6.Pavani Suresh Chandra Murthy, S/o Krishna Murtrhy, aged about 37 years, Occ: Jr Asst, MPDO Office, Chirala, R/o Near Chinna Bose Statue Perala, Chirala,Prakasam(dist) (Opponent-6)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar Chits ordered notice to all of you and posted the case to 22-11-2024 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Ongole on 22-11-2024 at 10-30 A.M. in person , failing which the matter will be decided in your absence.

(By order of the Honorable Deputy Registrar)
Hearing Date: 22-11-2024
M/S KAPIL CHITS KOSTA PVT LTD,
Rep. Asst Divisional Manager.

ఒరిజినల్ దస్తావేజులు పోయినది

గుంటూరు కాపురాస్తురాలు మల్లిశెట్టి దీనమ్మ, భర్త మల్లిశెట్టి సురేష్ బాబు గారి సూచన మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా ..
నా భార్య మల్లిశెట్టి దీనమ్మ స్వాదీనానుభవంలో ఉన్న కొరిటేపాడు గ్రామ డి.నెం. 144/1 లో గల 225 చ.గ.లకు చెందిన దస్తావేజు గుంటూరు జిల్లా కొరిటేపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయం లో 9396/2023 దస్తావేజుగా రిజిస్టర్ కాబడి సదరు ఆస్తికి సంబంధించిన లింక్ విక్రయ దస్తావేజు 5692/1986 మాకు రిజిస్టర్ సమయంలోనే ఇచ్చివున్నారు. సదరు లింక్ విక్రయ దస్తావేజు 5692/1986 ను ది. 02-11-2024 మా ఇంటి వద్ద నుండి లాం గ్రామంకు వెళ్లి వస్తుండగా సదరు దస్తావేజు గల కవర్ మార్గమధ్యంలో జారిపడి పోయినది. ఎంత వెతికినను దొరకలేదు. కావున ఎవరైనా సదరు దస్తావేజు నంబర్ 5692/1986 దొరికిన యెడల నాకు తెచ్చిఇవ్వగలరు. అట్లుగాక సదరు దస్తావేజును ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంతములు చేసిన మేము తీసుకొను చట్టపరమైన సివిల్, క్రిమనల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

పేరు: **Mallisetty Suresh Babu**
అడ్రస్:
D.No: 3-126-85, 7th లైన్,
టెలికమ్ నగర్, అమరావతిరోడ్,
గుంటూరు. ఫోన్: 9949401121

ఒరిజినల్ దస్తావేజు పోయినది

మచ్చా శ్రీనివాసరావు, తండ్రి: వెంకటరాములు, గుంటూరుజిల్లా, గుంటూరుసిటీ, శ్రీనగర్ 5వ లైను కాపురస్తుడు, డోర్ నెం. 7-17-21/8, నివాసం. ఆధార్ నెం. 4689 5270 9091 నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా తాలూకు ఆస్థికి సంబంధించి డి.నెం.189/బి రు, య. 9-13 శెంట్లు, మింజుమలె 70 చ.గ.ల ఖాళీ నివేశన స్థలముకు సంబంధించి దస్తావేజు నెం. 9768/2015 గల ఒరిజినల్ దస్తావేజును తీసుకొని జిరాక్స్ నిమిత్తం ది. 8-10-2024న నా ఇంటి నుండి బైకుపై అరండల్ పేటలోని జిరాక్స్ షాపుకు వెళుతుండగా మార్గమధ్యలో ఎక్కడో జారిపడిపోయినది. వెనుతిరిగివచ్చి ఎంత వెదికినా దొరకలేదు. కావున దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్‌కు తెలియజేయ గలరు. లేని యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలుపగలరు.

ఇట్లు
మచ్చా శ్రీనివాసరావు,
సెల్ నెం. 9493394529

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ గారి కోర్టు..
ఐపి. నెం. 25/2023

బిట్వీన్:
తాతా రంగరావు ..... పిటిషనర్
మరియు
మేడ సత్యసాయి బాబు మరియు ఇతరులు. .....రెస్పాండెంట్స్

R6) బొగ్గవరపు కిషోర్ S/o యలమంద, R/o. జానపాడు గ్రామం, పిడుగురాళ్ళ మండలం, పల్నాడు జిల్లా. సెల్ నెం:- 9700079169.

సదరు పైనెంబరు ఇనాల్వెన్సీ పిటీషన్‌లో రెస్పాండెంట్లకు పిటీషనర్ బాకీలు చెల్లించలేని పరిస్థితులలో వుండి సదరు పిటిషన్ దాఖలు చేసినందున సదరు ఇనాల్వెన్సీ పిటీషన్ లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున చివరి సారిగా పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు పంపించమని శ్రీ కోర్టు వారు ఆర్డర్ వేసినారు. కావున ది.21-11-2024 న ఉదయం 10:30 గం.ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీకు పరోక్షంగా తీర్పు చెప్పబడును.

యస్.జి.యస్.పి.నాగేశ్వరరావు,
పి.చంద్రకళ,
అడ్వకేట్స్, నరసరావుపేట.

Notice
IN THE COURT OF THE HON'BLE ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION):: TENALI
H.M.O.P.No.258/2023

Between:
Immadisetty Devi. .... Petitioner
And
Immadisetty Satya Narayana ..... Respondent

To.
Immadisetty Satya Narayana, S/o. Late Koteswara Rao, R/o. Door No. 15-14-12, Subba Rao Street, Salt Bazar, Tenali. Guntur Dt.

పై నెంబరు ఓ.పి.లో రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:08-11-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:08-11-2024

పరిశా రవీంద్ర బాబు,
కటారి శ్రీనివాసరావు,
చిట్టా శారద,
పిటీషనరు తరపు అడ్వకేట్స్,
తెనాలి, గుంటూరు జిల్లా,.
సెల్:9848356442

జనరల్ నోటీసు
IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE :: TENALI
I.P. NO. 6/2024

Between :
Makkena Venkata Rao
S/o Venkateswarlu, Tenali .... Petitioner
And
Kukkala Eswaramma and another ..... Respondents

To,
R1 : Kukkala Eswaramma
W/o Pothuraju Reddy, Dundipalem Village.
R2 : Dundi Amaravathi
W/o Srinivasa Reddy, Dundipalem Village.

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తం ది. 8-11-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని యావన్మంది కి తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 8-11-2024

ఎస్.బి.శివ
పిటీషనర్ తరపు అడ్వకేట్, తెనాలి.
సెల్ నెం. 9885551111

మహారాజశ్రీ అడిషనల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టు, నరసరావుపేట.
క్రెడిటార్ ఐ.పి. నెం. 42/2023

బిట్వీన్:
కూరపాటి సుధాకర్‌రెడ్డి .... పిటీషనర్ / క్రెడిటార్
వర్సెస్
గాదె శివారెడ్డి మరియు ముగ్గురు... రెస్పాండెంట్స్

ఆర్-3) కూసం నవీన్‌రెడ్డి, తండ్రి: శేషిరెడ్డి, నివాసం : డోర్ నెం. 7-96, మున్నంగి గ్రామం, కొల్లిపర మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో ఆర్-3 మీరు ఉద్దేశ్య పూర్వకంగా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోనందున శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలు నిమిత్తం ది. 19-11-2024వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమందు తీర్మానించ గలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 19-11-2024

ఇట్లు
డి.ఉదయశ్రీ,
న్యాయవాది, నరసరావుపేట.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE (JUNIOR DIVISION):: GUNTUR
OS No:356/ 2019

Between:
State Bank of India, RACPC, Guntur (Previously State Bank of Mysore, Guntur Branch Guntur amalgamated into State Bank of India) Rep.by its Manager -Recovery ....Plaintiff
And
Shaik Shabbir and Others ...Defendants

To
D-1: Shaik Shabbir, S/o.Subhani,
D-2: Shaik Subhani, S/o. Mastan,
Both are R/o. Flat No.4, Baba Towers, 4/3 Ashok Nagar, Guntur.
D-3: Syed Ismail, S/o. Budan, R/o.Police Quarters, B Block, Vidya Nagar, Guntur

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 19-11-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:19-11-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో : సత్తెనపల్లి
ఐ.ఎ. నెం. 563/2023 ఓ.యస్.నెం. 250/2023

బిట్వీన్ :
జక్కుల శ్రీనివాసరావు ...వాది
మరియు
పిన్ని శ్రీను మరియు యితరులు ... ప్రతివాదులు

1) పిన్ని శ్రీను తండ్రి.రామస్వామి,డోర్. నెం.14-424, ఈదేపల్లి గ్రామం, మచిలీపట్నం మండలం, కృష్ణాజిల్లా. సెల్. నెం. 6300293277.
2) పిన్ని క్రిష్ణకాంత్ తండ్రి.శ్రీను డోర్. నెం. 14-424, ఈదేపల్లి గ్రామం, మచిలీపట్నంమండలం, కృష్ణాజిల్లా. సెల్. నెం. 6300293277.

పై నెంబరు దావాలో 1 మరియు 2 ప్రతివాదులైన మీకు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు నిమ్మిత్తంగా ది.19.11.2024వ తేదికి వాయిదా ఉన్నది. కావున వారు ఆరోజున అనగా ది.19.11.2024వ తేది ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టులో మీరు స్వయంగా గానీ, మీ తరుపు న్యాయవాది గారి ద్వారా గానీ శ్రీకోర్టువారి యెదుట హాజరై మీఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించగలరని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 19.11.2024

కంబాల అనిల్ కుమార్,
యర్రమాసు వెంకటేశ్వర్లు,
వాది తరుపు అడ్వకేట్స్,
సత్తెనపల్లి.
సెల్. నెం. 9032942494

దావా సమన్లు
IN THE COURT OF THE V ADDL.DIST.JUDGE:: GUNTUR
O.S.No.90/2023

Between:
Paruchuri Srinivasa Rao ...Plaintiff
And
Dalarajula Ramya Priya & others .... Defendants

To,
Dalarajula Ramya Priya, D/o. Koteswara Rao, R/o. Flat No.106, Sabaragiri Towers, 6/1Chandramouli Nagar, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీకోర్టు వారు ది.22-11-2024కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉదయం గం. 10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:22-11-2024

కె.యస్.టి.సింగ్,
వాది తరపు అడ్వకేట్,
అరండల్ పేట, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE (JUNIOR DIVISION):: GUNTUR
OS No:1018/ 2022

Between:
State Bank of India, SMEC, Guntur, Rep.by its Chief Manager ....Plaintiff
And
Yanamala Mary Suseela ... Defendant

To.
Yanamala Mary Suseela, W/o.Samiyelu, R/o. #121-5-10/93, Swarnadhara Nagar, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపనచేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:25-11-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:25-11-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

COURT NOTICE
IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION) :: GUNTUR
O.S.No. 74/2022

Between:
Bhumireddy Dhanalakshmi ..Plaintiff
And
Sangani Ramanjaneyulu ... Defendant

To,
Sangani Ramanjaneyulu, S/o. Venkata Ramaiah, R/o. Dr.No:7-569, behind MRO office, Piduguralla(Vil&Md) Guntur Dist, Presently Palnadu Dist.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:21-11-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:21-11-2024

Chaanukyas Fight for Right
శ్రీనివాసరావు.జి.సిహెచ్,
వాది తరపు అడ్వకేట్,
పట్టాభిపురం, గుంటూరు,
సెల్:98496 58005

400 వీధిలైట్లు వెలగటం లేదు : కమిషనర్

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలో సుమారు 400 లైట్లు వెలగటం లేదని కొన్నిలైట్లు ఏడాదిగా కూడా వెలగకపోవచ్చునని కమిషనర్ వేణుబాబు తెలిపారు. తన కార్యాలయంలో ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ పట్టణంలో మొత్తం 4,230 వీధి లైట్లు ఉన్నట్లు తెలిపారు. 2016-17లో 3,560 ఎల్ఇడి లైట్లు ఏర్పాటు చేసి నిర్వహణ బాధ్యతను అప్పటి పాలకవర్గం విజయవాడకు చెందిన ఇఇఎస్ఎల్‌కు అప్పగించినట్లు చెప్పారు. వారికి సుమారు రూ.2 కోట్లు బకాయిలు మున్సిపాలిటీ తరపున చెల్లించాల్సి ఉందన్నారు. నిర్వహణ లోపాల కారణంగా సదరు ఇఇఎస్ఎల్ వారికి సుమారు రూ.50 లక్షల పెనాల్టీ వేసినట్లు తెలిపారు. ప్రస్తుత సంవత్సరం మార్చి 31కి వారి కాంట్రాక్ట్ ముగిసిందన్నారు. వారికి త్వరలో 15 వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ.1.62 కోట్లు బకాయి కింద చెల్లించనున్నట్లు తెలిపారు. వెలగని లైట్లను మరమ్మతులు చేయిస్తామని, అవసరమైనన్ని కొత్తవి కూడా త్వరలో కొనుగోలు చేస్తామని చెప్పారు.

జల విద్యుత్ కేంద్రాన్ని పరిశీలించిన జెన్కో సిఇ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జునసాగర్ కుడి జల విద్యుత్ కేంద్రాన్ని ఏపీ జెన్కో శ్రీశైలం కాంప్లెక్స్ చీఫ్ ఇంజినీర్ కాంతరావు మంగళవారం పరిశీలించారు. మరమ్మతులకు గురైన మూడవ యూనిట్‌ను పరిశీలించి త్వరితగతిన యూనిట్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కుడి కాల్వ గేట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక శ్రీ సీతారాముల ఆలయాన్ని సందర్శించారు. ఆయన వెంట ఎస్ఇ రమణ, ఓ అండ్ ఎం ఆర్పిపిహెచ్ డిఈ అప్పాజి, డిఈ రాజారెడ్డి, ఏడిఈ మోహన్‌బాబు, ఏఈఈ గౌతమ్ కుమార్ ఉన్నారు.

రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని సత్రశాల వద్ద కృష్ణా నదిపై నిర్మించిన నాగార్జున సాగర్ టైల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో వరుసగా మూడో సంవత్సరం రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేయడం హర్షణీయమని శ్రీశైలం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ కాంతారావు అన్నారు. మంగళవారం ఆయన ప్రాజెక్టును సందర్శించారు. ప్రతి సంవత్సరం మార్చి 31 వరకు నిర్దేశించిన 78 ఏఎంయుల విద్యుత్తు ఉత్పత్తి అవుతుందని, అయితే వర్షాల నేపథ్యంలో నవంబర్ 4వ తేదీ రాత్రికి లక్ష్యాన్ని అధికమించారని చెప్పారు. మరో ఐదు నెలల్లో ఇంకా విద్యుత్ ఉత్పత్తి జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని బేరిజు వేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఇ వెంకటరమణ, ఈఈ సుబ్రహ్మణ్యం, ఏడిఈ నాగరాజు, రత్తయ్య, మెహబాబు, గిరిబాబు, జయశంకర్, సుబ్బారావు పాల్గొన్నారు.

కరాటేలో 'నారాయణ' విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి - యడ్లపాడు

విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరిగిన కరాటే పోటీల్లో యడ్లపాడు నారాయణ స్కూలుకు చెందిన 4 వ తరగతి విద్యార్థిని బచ్చు నూతన సిరి బహుమతి సాధించారు. సిరిని పలువురు అభినందించారు.

సిసిఐ నిబంధనలతో రైతులకు ఇబ్బందులే

సడలించేలా సిఎంతో మాట్లాడతా : ఎమ్మెల్యే కన్నా - పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కొత్తగా తెచ్చిన నిబంధనలతో రైతులకు కలగనున్న ఇబ్బందుల్ని అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి - అమరావతి మేజర్ కాల్వ వద్ద లక్ష్మీ కాటన్ ట్రేడింగ్ కంపెనీలో ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. రైతులు తెచ్చిన పత్తిని పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, నాణ్యమైన పత్తిని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉంటేనే కొనుగోలు చేస్తారని, 12 శాతం దాటితే బయ్యర్లు సరుకు వెనక్కి పంపించే విధంగా కఠిన నిబంధనలు ఉన్నాయని అన్నారు. ఈ నిబంధనల వల్ల రైతులు నష్టపోతారని చెప్పారు. ప్లాస్టిక్ గోతాల్లో కాకుండా లూజుగా పత్తి తీసుకురావాలని రైతులకు సూచించారు. ముఖ్యమంత్రిని సిసిఐ బాధ్యులతో మాట్లాడించి రైతులకు మేలు చేసేలా నిబంధనలు సడలించేందుకు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎ.అమరేశ్వరరావు, నాయకులు కె.శ్రీనివాసరావు, ఎ.సాంబయ్య, ఎం.రామచంద్రరావు, మిల్లు నిర్వాహకులు పి.శంకరరావు, సిసిఐ బయ్యర్ ఇంద్రకుమార్, మార్కెట్ యార్డు కార్యదర్శి శివారెడ్డి పాల్గొన్నారు.

పత్తి పంటను పరిశీలస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ

సమస్యల పరిష్కారం కోసం 104 సిబ్బంది వినతులు

ప్రజాశక్తి - వెల్దుర్తి

తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా 104 సిబ్బంది మంగళవారం నిరసన తెలిపారు. ఉప్పలపాడు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ బి.శ్రీరామ్, డాక్టర్ బి.లక్ష్మి ప్రసన్న, శిరిగిరిపాడు పిహెచ్‌సి వైద్య అధికారి డాక్టర్ షేక్ నిజాముద్దీన్‌కు వినతిపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ తమకు 3 నెలలుగా వేతనాలు అందకపోవడంతో కుటుంబాలను పోషించటం చాలా కష్టంగా ఉందని వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రల ద్వారా కేవలము రూ.50 వేలు ఖర్చుతో నిర్వహించి ప్రజా దనము వృథా కాకుండా చూడాలన్నారు. 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని, అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ సొమ్మును తిరిగి చెల్లించాలని కోరారు. 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చేయాలని, డీఎస్సీ ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్‌లను కాంట్రాక్టు పద్ధతిలో నియమించాలని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావాల్సిన ఇతర బకాయిలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సయ్యద్ జిలాని, బాబా, డి.ఏసుదానం పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

తమ సమస్యలను పరిష్కరించాలని మండలంలోని కంభంపాడు ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ అరుణ్‌కు మంగళవారం 104 సిబ్బంది వినతిపత్రం ఇచ్చారు. సుభాని, ఏడుకొండలు పాల్గొన్నారు.

18న కలెక్టరేట్ వద్ద ఆశాల ధర్నా

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి 18న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పి.మహేష్ పిలుపునిచ్చారు. ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్‌కు ఆశాలు మంగళవారం వినతి పత్రం అందజేశారు. వీరికి మద్దతుగా మహేష్ మాట్లాడుతూ ఆశ వర్కర్స్ సమస్యలపై కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు యూనియన్ నాయకులతో ఒప్పందం జరిపిన జీవోలను 9 నెలలు కావస్తున్న విడుదల చేయలేదన్నారు. ఈ మధ్యకాలంలో అనేకమంది ఆశా వర్కర్స్‌ను రిటైర్మెంట్ చేశారని, 60 నుండి 62 ఏళ్లకు వయోపరిమితి పెంపుదల జీవో రాకపోవడంతో ఆశా వర్కర్లు తీవ్ర ఆందోళన గురవుతున్నారని చెప్పారు. చనిపోయిన ఆశ వర్కర్లకు బీమా సౌకర్యం వర్తించడం లేదని, ఫీల్డ్ వర్క్ సెంటర్ వర్క్ పని చేయని సెల్‌ఫోన్స్‌తో అవస్థ పడుతున్నారని అన్నారు. సెలవు కోసం అధికారుల దయా దక్షిణాలపై ఆధార పడవలసి వస్తుందని అన్నారు . కొత్త రికార్డ్స్ ఏప్రిల్ 1 నుండి నిర్వహించాల్సి ఉండగా ఇంకా సరఫరా చేయలేదని, రాజకీయ వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యునియన్ నాయకులు షారోను, పద్మజ, రాధాకుమారి, మరియమ్మ, కమల, రుక్మిణి పాల్గొన్నారు.



వరద బాధితులకు లింగంగుంట్ల గ్రామం ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని లింగంగుంట్లకు చెందినవారు వరద బాధితుల సహాయార్థం రూ.లక్షా 15 వేల 116ను వరద బాధితులకు సహాయార్థం సిఎం చంద్రబాబుకు మంగళవారం అందించారు. గ్రామస్తుల నుండి చందాల ద్వారా ఈ మొత్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జ్యోతి, ఎలమంచిలి భాగ్యలక్ష్మి, వీరపనేని మురళి, గంగినేని వెంకటేశ్వర్లు, మేదరమెట్ల శ్రీనివాసరావు, గంగినేని లీలావతి పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న పట్టభద్రుల ఓట్ల నమోదు

ప్రజాశక్తి - మాచర్ల

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఓట్ల నమోదు బుధవారంతో ముగియనున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు, డిప్యూటీ తహశీల్దార్ బత్తుల వాణి మంగళవారం తెలిపారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు ఓటర్ల జాబితాలో పేరు నమోదుకు సమయం ముగుస్తున్నందున పట్టభద్రులందరూ నిర్ణీత సమయంలోపు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారాగాని లేదా నేరుగా మాచర్ల టౌన్‌కు చెందిన వారు మున్సిపల్ కార్యాలయంలో, రూరల్ గ్రామాలకు చెందిన వారు తహశీల్దార్ కార్యాలయంలో ఆర్జీలు ఇవ్వాలన్నారు.

మంగళవారం నాటికి 4,385 దరఖాస్తులు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఓటు నమోదు కోసం మాచర్ల నియోజకవర్గ పరిధిలో 4,385 ఆర్జీలు అందినట్లు డిప్యూటీ తహశీల్దార్ బత్తుల వాణి తెలిపారు. మాచర్ల టౌన్, రూరల్ నందు 1,868, వెల్దుర్తి మండల పరిధిలో 495, కారంపూడిలో 655, రెంటచింతలలో 753, దుర్గిలో 614 ఆర్జీలు నేరుగా, ఆన్‌లైను ద్వారా అందినట్లు వివరించారు.

గడువు పెంచాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఓట్ల నమోదుకు మరిన్ని రోజులు అవకాశం ఇవ్వాలని ఎస్టీయు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె.కోటేశ్వరరావు కోరారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ గడువు బుధవారంతో ముగుస్తున్న నేపథ్యంలో సర్వర్ బిజీగా ఉండటం వలన ఆన్లైన్‌లో అప్లికేషన్ సబ్మిట్ కావడం లేదని, అనేక కార్యాలయాల్లో కూడా దరఖాస్తుల పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర డైరీ కమిటీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు మాట్లాడుతూ నిరుద్యోగులు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ ఓటు నమోదు చేసుకోలేదని, వారికోసం మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులుకు ఆన్లైన్ సబ్మిషన్లో లోపాలు వ్యక్తిగతంగా సమర్పించుటకు ఉన్న ఇబ్బందులు దష్ట్యా ఆలస్యమైనందున గడువు పొడిగింపు అవసరమన్నారు.

సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్య పరిష్కారం కోసం జిల్లావ్యాప్త ఉద్యమం

మాట్లాడుతున్న పాశం రామారావు

తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న అఖిలపక్షం నాయకులు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కోసం ఉద్యమం ఉధృతం చేస్తామని అఖిలపక్షం నాయకులు తెలిపారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం తాడేపల్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్య పరిష్కరించాలని కార్మిక కుటుంబాలతో వందలాదిమంది కదలి వచ్చి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.. సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు అధ్యక్షతన ధర్నాలో ముందుగా మద్దతు తెలిపి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి మాట్లాడారు. ఎసిసి కార్మికుల సమస్య పరిష్కారం అయ్యేవరకూ తాము అండగా ఉంటామని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతు ఎసిసి కార్మికుల సమస్య పరిష్కారం కోసం జిల్లా వ్యాప్త ఉద్యమం చేపడుతామనిహెచ్చరించారు. స్వాతంత్రం వచ్చిన తొలి దినాల్లో జిల్లాలో పెట్టిన అతిపెద్ద పరిశ్రమల్లో ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ ఒకటని గుర్తు చేశారు. ఈ ఫ్యాక్టరీ మీద ఆధారపడి1000 కార్మిక కుటుంబాలతో పాటు పరోక్షంగా మరో రెండు వేలు కుటుం బాలు లబ్ధిపడ్డాయని తెలిపారు. ఫ్యాక్టరీ యాజమాన్యం అక్రమ లాకౌట్ ప్రకటించడంతో చెట్టుకొకరు పుట్టకొకరు అయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమతో కోట్ల రూపాయల సంపాదించిన యాజమాన్యం, అదనపు లాభాల కోసం అక్రమ లాకౌట్ ప్రకటి ంచిందని విమర్శించారు. ప్రజలకు న్యాయం చేయవలసిన రాజకీయ నాయకులు కార్మికు లను ఇబ్బందులు పెట్టటం న్యాయం కాదని తెలిపారు. నేషనల్ ట్రిబనల్ కోర్ట్, హైకోర్టు భూములు కొనుగోలు చేసిన వారు కార్మికులకు నష్టపరిహారం ఇవ్వాలని స్పష్టంగా తీర్పు చెప్పిన దాన్ని అమలు చేయలేదని విమర్శించారు. 43 కోట్ల రూపాయలు కార్మికులకు చెల్లించాలని తెలియకుండానే ఎన్నారైలు ఈ భూములను కొనుగోలు చేశారా అని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ కు ఎన్నికలకు ముందు, తర్వాత కూడా కార్మికులు, యూనియన్ల తరపున అర్జీలు ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. హామీలు నిలబెట్టుకుని, అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి, స్థానిక మంత్రి పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. వైయస్సార్ టి యు నాయకులు మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు అన్ని విధాల మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకెంత మంది ప్రాణాలు తీసుకుంటే ఈ సమస్య పరిష్కరిస్తారో ప్రభుత్వం చెప్పాలని నిలదీశారు. సిపిఐ ఎంఎల్ న్యూ నాయకులు ఉల్లిగడ్డ నాగేశ్వరరావు మాట్లాడుతూ పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. స్పందించకుంటే అధికారులు బాధ్యత వహించాలని కోరారు.ఏఐఎఫ్ టి యు నాయకులు కే కోటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల పోరాటానికి ఎల్లవేళలా తమ అండదండలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఏఐటీయూసీ నాయకులు టి వెంకటయ్య మాట్లాడుతూ సిమెంట్ కార్మికుల పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. యాజమాన్యం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఐఎన్టియుసి నాయకులు దర్శనపు సామెల్ మాట్లాడుతూ మరి కొంతమంది కార్మికులు బలిదానం కాకముందే ప్రభుత్వం సమస్యను పరిష్కరించాలన్నారు. సిఐటియు నాయకులు వేముల దుర్గారావు మాట్లాడుతూ కార్మికుల కోరుతున్నది బిక్ష కాదని, హక్కుని స్పష్టం చేశారు. న్యాయం చేయమని అడిగితే బయట కేసులు పెట్టడం సరికాదని చెప్పారు. యూనియన్ నాయకులు కొరపాటి స్టీవెన్ మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీ భూములు మీదకు వెళ్ళొద్దని, డబ్బులు ఇప్పిస్తామని చెప్పిన మంత్రి లోకేష్, స్థానిక ఎమ్మెల్యే తన మాట నిలబెట్టుకోవాలని కోరారు. కార్మికులు తమకు దక్కాల్సిన సిమెంట్ ఫ్యాక్టరీ భూముల్లో ఒక్కొక్కరు 10 నుండి 20 సెంట్లు భూమిని ఆక్రమించుకొని ఇల్లు నిర్మించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం సిఐటియు రాజధాని నాయకులు ఎం భాగ్యరాజ్, వల్లభాపురం వెంకటేశ్వరరావు,ఐఎఫ్టియు నాయకులు చెన్నయ్య. సిపిఎం నాయకులు వెంకటరెడ్డి, బూరుగ వెంకటేశ్వర్లు, కొట్టి కరుణాకర్ రావు, డివి భాస్కర్ రెడ్డి, ఏ చివరి భర్తలో మ్. వి, శాస్త్రి. బొబ్బిలి రామారావు, పల్లె కృష్ణ, నలకపేట ఆటో వర్కర్ యూనియన్ నాయకులు వేపచెట్టు శీను, కార్మికులు స్టీవెన్, బి సూర్యప్రకాష్, ఆశీర్వాదం, సాంబయ్య, నవనీతం, ఈ మాంబి, రమాదేవి, శారద, కే భాష, వై యెహోషువ, ఇజ్రాయిల్, జానీ, నాగేశ్వరరావు వందల మంది కార్మికులు, మహిళలు పాల్గొన్నారు

రాస్తారోకో : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు అండగా అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు, ఇది రాజకీయ పార్టీల నేతత్వంలో మంగళవారం తాడేపల్లి ఎమ్మార్వో కార్యాల యం పెద్ద ఎత్తున వందల మంది రాస్తారోకో నిర్వహించారు. తమకు న్యాయం చేయాలని, తమ సమస్యను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని, ఇప్పటికే అనేకమంది కార్మికులు అర్ధాకలతో చనిపోయారని, మరి కొంతమందిని ఆకలి చావులకు గురి చేయవద్దని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సందర్భంగా తాడేపల్లి ఎస్సై ఏఎస్ రావుకు కార్మికులకు మధ్య వాగ్వాదం జరిగింది. ప్రస్తారోకో విరమించాలని, ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని ఎస్ఐ వాదించారు. 33 ఏళ్లుగా తమకు న్యాయం జరగలేదని, కొద్దిసేపటికి మీరు ఇలా మాట్లాడుతున్నారని, మేం కూడా ప్రజల్లో భాగమేనని కార్మికుల స్పష్టం చేశారు

తహశీల్దార్‌కు వినతిపత్రం

ఈ సందర్భంగా తాడేపల్లి తహశీల్దార్‌కు అఖిలపక్ష కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశారు. కోర్టులు మాకు అనుకూలంగా తీర్పులు ఇచ్చిన, సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం 'ప్రజాపోరు'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తాడేపల్లి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం ఈనెల 8వ తేదీ నుండి తాడేపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న ప్రజా పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం తాడేపల్లి మేక అమరా రెడ్డి భవన్లో జిల్లా కమిటీ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు వేసుకుని నివసిస్తున్న వారికి ఎక్కడికక్కడే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుంటూరు ఛానల్ ను పరుచూరు వరకు పొడిగించి చివరి భూములకు కూడా నీరు అందించాలని కోరారు. తాడేపల్లి పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులు, అంగన్వాడీలు, స్కీం వర్కర్లకు ఇచ్చినా మేరకు జీతాలు పెంచాలని కోరారు. కార్యక్ర మంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగు వెంకటేశ్వర్లు, నాయ కులు పలగాని లక్ష్మణరావు, సుబ్బారెడ్డి, పొట్టి కరుణాకర్ రావు, డివి భాస్కర్ రెడ్డి, వై బర్నవాస్, గంజి శ్రీనివాసరావు, జి అంజిరెడ్డి పాల్గొన్నారు.

సూపరింటెండెంట్‌కు అభినందనలు తెలియజేస్తున్న నాయకులు

జిజిహెచ్ సూపరింటెండెంట్

డాక్టర్ రమణ యశస్వీకి ఎపిజిఇఎ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన యశస్వి రమణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు మంగళవారం ఆయన చాంబర్‌లో పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులు త్వరితగతిన క్లియర్ చేయాలని కోరినారు.ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు హెల్త్ స్కీం ద్వారా ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్‌బాష, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరీముల్లా షాఖాదరి, జిల్లా ఉపాధ్యక్షులు రహిమాన్, నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ బండి శ్రీనివాస్

నైపుణ్య గణన పక్కాగా నిర్వహించాలి

ప్రజాశక్తి-గుంటూరు : గ్రామాలలో నైపుణ్య గణన పక్కాగా నిర్వహించాలని గుంటూరు ఎంపిడిఒ బండి శ్రీనివాస్ అన్నారు. నైపుణ్య గణన సర్వేపై రెండ్రోజులపాటు జరిగిన సర్వే ముగింపు సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో బండి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విజన్ 2047లో భాగంగా నైపుణ్య గణన చేపట్టిందన్నారు. ఈ సర్వేలో వచ్చిన అంశాల ఆధారంగా ఎక్కడెక్కడ పరిశ్రమలు స్థాపించాలి, ఎలాంటి పరిశ్రమలు స్థాపించాలి, ఎలాంటి నైపుణ్య శిక్షణ ఇవ్వాలనే విషయాలను ప్రభుత్వం నిర్ధారిస్తుందన్నారు. మొదట మంగళగిరి, తుళ్లూరు మండలాల్లో పైలెట్ ప్రాజెక్ట్‌గా చేపట్టి ఇప్పుడు రాష్ట్రం మొత్తం చేపడుతున్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాల ఆధారంగా ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు, వారిలో నైపుణ్యాలు, వారు ఇంకా ఏమి కోరుకుంటున్నారు తదితర అంశాలన్నింటినీ సవివరంగా తెలుసుకొని సంబంధిత యాప్‌లో నమోదు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో సచివాలయ కార్యదర్శులు అందరూ ఈ సర్వేలో పాల్గొనాలన్నారు. ఇఒఆర్‌డి శ్రీనివాసరావు మాట్లాడుతూ గుంటూరు రూరల్ మండలంలోని పది గ్రామాలల్లో ఈ సర్వే చేపట్టాలన్నారు. ప్రతి రోజు ఒక్కొక్కరూ 30 ఇళ్లను సర్వే చేయాలని, 20 రోజుల్లో సర్వే పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు శర్మ, సాయి శివకుమార్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విత్తన వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-గుంటూరు : రాష్ట్రంలోని ముఖ్యమైన విత్తన వ్యాపారుల సమావేశం మంగళవారం స్థానిక అరండల్ పేటలోని వి రాయల్‌పార్క్ హోటల్లో నిర్వహించారు. స్టేట్ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వజ్రాల వెంకట నాగిరెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తన వ్యాపారులు విత్తన శాంపిల్స్‌లో ఎదురవుతున్న సమస్యలు, విత్తన కో మార్కెటింగ్ గురించి, ఉత్పత్తిదారుల నుంచి ఎదురవుతున్న సమస్యలు, నాణ్యత లోపం ఉన్న విత్తనాలు పంపిణీ చేస్తున్న కంపెనీల గురించి, రోజువారీ వ్యాపారంలో ఎదురవుతున్న సమస్యలను, వ్యవసాయ శాఖకు అందచేయాల్సిన నివేదిక గురించి సమావేశంలో చర్చించారు. త్వరలో ఈ విషయాల పరిష్కారానికి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో చర్చిస్తామని నాగిరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేషన్ కోశాధికారి విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, పరమేశ్వరరెడ్డి, కార్యదర్శి చలపతిరావు, గుంటూరు జిల్లా చైర్మన్ సాంబిరెడ్డి, పల్నాడు జిల్లా చైర్మన్ హనిమిరెడ్డి , భవాని వాసు తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ అంబాసిడర్లకు సత్కారం

ప్రజాశక్తి-గుంటూరు

విధి నిర్వహణలో ఏమరుపాటు లేకుండా లేమల్లెపాడు గ్రామాన్ని ప్రతిరోజు శుభ్రం చేసే పారిశుధ్య కార్మికులను గౌరవించుకోవడం గ్రామంతో పాటు తమ పాఠశాల విద్యార్థులకు కూడా శ్రమ యొక్క గొప్పతనాన్ని తెలియజేసే చక్కటి పాఠంగా ఉంటుందని ప్రాథమికోన్నతపాఠశాల హెచ్ఎం పసుపులేటి శ్రీధర్ అన్నారు. మంగళవారం స్థానిక వట్టిచెరుకూరు మండలం లేమల్లెపాడు ఎంపీపీ యుపి పాఠశాలలో గ్రామ గ్రీన్ అంబాసిడర్స్‌గా పిలవబడే పారిశుధ్య కార్మికులు గోదా గంగాభవాని, వనమా శాంతిని సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీర్ల శ్రీనివాసరావు, మోదుగుల రవికృష్ణ పాల్గొన్నారు.

కార్మికుల్ని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మాట్లాడుతున్న ఈమని అప్పారావు

కాజలో సింహాద్రి మహేశ్వరరెడ్డి వర్ధంతి సభ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు మోపడం సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు పేర్కొన్నారు. మండలంలోని కాజ గ్రామంలో సిపిఎం నాయకులు సింహాద్రి మహేశ్వర్‌రెడ్డి 14వ వర్ధంతి సభ తమ్మ ప్రసాదరెడ్డి అధ్యక్షతన సోమవారం రాత్రి జరిగింది. వర్ధంతి సభలో ఈమని అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల పేరుతో భారాలను మోపుతున్నారని చెప్పారు. నిత్యాసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని తెలిపారు. ఈనెల 8 నుండి 15 వరకు సిపిఎం ప్రజాపోరు జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు భీమిరెడ్డి కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత సృష్టిస్తే లైసెన్స్ రద్దు

నరసరావుపేటలో రికార్డులు తనిఖీ చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎరువులు అధిక ధరలకు విక్రయించినా, నిల్వాలలో వ్యత్యాసం ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని ఎడిఎ పి.మస్తానమ్మ హెచ్చరింరు. నరసరావుపేట పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో మంగళవారం తనిఖీలు చేపట్టారు. ఎరువుల నిల్వాలు, రికార్డులలో నమోదు చేసిన నిల్వాలు, దుకాణంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన బోర్డులో ఉన్న నిల్వాలకు సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఎరువుల కొరత లేదని, రైతులకు కావాల్సిన ఎరువులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచామని చెప్పారు. దుకాణదారులు ఎవరైనా కొత్త సృష్టించి అధిక ధరలకు విక్రయించాలని చూస్తే ఆ దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. దుకాణంలో ఉన్న ఎరువులు నిల్వాలు, అమ్మకం ధరలు తూకం వివరాలు తప్పనిసరిగా దుకాణంలో ఏర్పాటు చేసిన బోర్డులో ప్రదర్శించాలని, రైతులు అడిగిన ఎరువులను ఈ-పోస్ ద్వారా విక్రయించాలని ఆదేశించారు. నరసరావుపేట మండలంలో ప్రైవేటు ఎరువుల దుకాణాల్లో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా, గుంటూరు జిల్లా కో-పరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ (జిడిసిఎంఎస్) ద్వారా, రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. యూరియా 2300 టన్నులు, డిఎపి 1400 టన్నులు, కాంప్లెక్స్ 8600 టన్నులు, ఎం.ఓ.పి 611 టన్నులు, ఎస్.ఎస్.పి 309 మెట్రిక్ టన్నుల నిల్వాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంకా అవసరమైతే ఉన్నతాధికారులకు నివేదించి తెప్పిస్తామని చెప్పారు.

ఎరువుల వినియోగం తగ్గించండి

అధిక దిగుబడుల కోసం ఎరువలను మితిమీరి వినియోగిస్తే భూమి సారం కోల్పోవడంతో పాటు ఇతర తెగుళ్ల సోకే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో (బి.ఎల్.బి) ఆకు ఎండు తెగులు సోకిందని, దీని నివారణకు మందులు లేవని చెప్పారు. యూరియా, కాంప్లెక్స్ ఎరువులు వాడకూడదన్నారు. ఎకరాకు 25 కిలోల పొటాష్ ఎరువులను వరి పొట్ట దశలలో వేయాలన్నారు.

పిడుగురాళ్లలో రికార్డులు తనిఖీ చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని పలు ఎరువులు దుకాణాల్లో వ్యవసాయశాఖ అధికారి ఎన్.శ్రీనివాసరెడ్డి మంగళవారం తనిఖీలు చేశారు. స్టాక్ రిజిస్టర్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఎరువులు అధిక ధరలకు అమ్మినా లేదా స్టాక్ రిజిస్టర్ సరిగా నిర్వహించకపోయినా చర్యలు తీసుకుంటామన్నారు. ఎరువులు కొన్న రైతులకు బిల్లులను తప్పనిసరిగా ఇవ్వాలన్నారు.

తులసి గ్రూప్ కంపెనీలో కృష్ణవేణి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తులసి గ్రూప్ ఆఫ్ కంపెనీ తమ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాల విద్యార్థులు ఆరుగురు ఎంపికయ్యారని కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. విద్యతో పాటు ఉద్యోగాలు పొందడానికి తగిన ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి విద్యార్థి ప్రాంగణ ఎంపికలలో పాల్గొని తమ నైపుణ్యానికి తగిన ఉద్యోగాన్ని నిర్ణయించుకోవాలని సూచించారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు డిగ్రీ పూర్తయిన అనంతరం విధుల్లో చేరతారన్నారు. వీరిని కళాశాల డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, టిపిఓ ఎం.బాలకోటేశ్వరరావు, కంపెనీ ప్రతినిధులు అభినందించారు.

పురుగులను నివారిస్తే పూల సాగులో సిరులే...!

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రస్తుత వాతావరణం పూల సాగుకు అనుకూలంగా ఉంటుంది. అయితే పూల మొక్కలకు వివిధ రకాల కీటకాలు, తెగుళ్ల ఆశించే అవకాశం ఉందని, సమగ్ర యాజమాన్య, సస్యరక్షణ చర్యలతో నివారించి అధిక దిగుబడులు సాధించవచ్చని నరసరావుపేట ఉద్యాన శాఖాధికారి దాసరి నవీన్ కుమార్ తెలిపారు. ఈ సీజన్ లో అన్ని రకాల పూల మొక్కలు పూతకు వస్తాయన్నారు. అయితే సరైన సమయంలో వాటికి ఆశించే చీడపీడలను గుర్తించి, నివారణ చర్యలు చేపట్టాలన్నారు. బంతి, చామంతిలో అధిక దిగుబడులు వస్తాయన్న ఆయన చామంతి సాగుకు సంబంధించి పలు సూచనలు చేశారు.

ఉద్యాన శాఖాధికారి డి.నవీన్

బంతి నాటిన 30 రోజుల తర్వాత బంతి మొక్క చివర కొనలను లేదా మొగ్గలను తుంచి వేస్తే చెట్టు గుబురుగా పెరిగి అధిక పూలను ఇస్తుందన్నారు. అధిక వర్షాలకు నీరు నిలబడి చెట్టు కుళ్లిపోయే అవకాశం ఉందని, అటువంటి పరిస్థితుల్లో పూలను పూర్తిగా కోసి హెక్సా కొనజోల్ లీటర్ నీటికి 2 మిల్లీ లీటర్లు లేదా ప్రొపికొనజోల్ లీటర్ నీటికీ 1 మిల్లీ లీటర్లు కలిపి పిచికారి చేస్తే కుళ్ల తెగులు నుంచి తప్పించుకోవచ్చన్నారు. పూతదశలో 15 రోజులకు ఒకసారి సూక్ష్మ ధాతువుల మిశ్రమాన్ని లేదా బోరాన్ మందును పిచికారి చేస్తే అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంటుందన్నారు.

అన్నవరంలో పూల తోట

తామర, పచ్చపురుగు నివారణకు...

శీతాకాలం మంచు కారణంగా తామర, పచ్చపురుగు (గొంగళి) చామంతికి ఆశించి ఆకులను, పూలను తిని నష్టపరుస్తుందన్నారు. నివారణకు మిథైల్ పెరాథియాన్ 1 మిల్లీ లీటర్లు లేదా కార్బియల్ 3 గ్రాములు 1 లీటరు నీటిలో కలిపి మొక్క ఆకు, పువ్వు తడిచేలా పిచికారీ చేసుకోవాలని చెప్పారు. తామర పురుగులు గుంపులు గుంపులుగా చేరి మొక్కలోని పత్రహరితాన్ని (పచ్చదనాన్ని) పీల్చి తోటల ఎదుగుదలపై ప్రభావం చూపిస్తాయని, దీని కారణంగా ఆకులు ముడతలు పడి రాలిపోతాయని, పూలు రంగుమారి వాడిపోతాయని తెలిపారు. నివారణకు డైమిథోయేట్ రెండు మిల్లీ లీటర్లు లేదా ఫిప్రోనిల్ 2 మిల్లీ లీటర్ల చొప్పున లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. 'మిల్లిబగ్' రసం పీల్చే పురుగు మైనపు పూత ఉండడం వలన మందులకు నివారించడం కష్టమని. పురుగుమందు పిచికారికి 12 గంటల ముందు సర్ఫ్ నీళ్ల పిచికారీ చేయాలని, తద్వారా మైనపు పూత కరిగిపోతుందని, ఎసిఫేట్ లీటర్ 1 గ్రాము గాని ప్రోఫినోఫాస్ 2 మిల్లీలీటర్లను లీటర్ నీటికీ కలిపి పిచికారి చేయాలని సూచించారు.

వేరు తెగులు..

ప్రస్తుత సీజన్లో చామంతి తోటలకు వేరు తెగులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. దీని వల్ల మొక్కలు సత్తువ కోల్పోయి వాలిపోతుందని, ఆకులు ఎండి వేరు మొదటి నుంచి కుళ్ల ప్రారంభమవుతుందని తెలిపారు. నివారణకు తోటలో నీరు నిల్వ లేకుండా చేయడంతో పాటు తోటలో 100 కిలోల వరకు పశువుల ఎరువులు, రెండు కిలోల ట్రైకోడెర్మాన్ వేయాలి. బ్లయిటక్స్ 3 గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలని వివరించారు. ఆకుమచ్చ తెగులు ఆశిస్తే మొక్కలపై నల్లటి, లోతైన మచ్చలేర్పడి ఆకులు రాలిపోతాయని, నివారణకు లీటర్ నీటిలో 3 గ్రాముల మాంకోజెబ్ కలిపి పిచికారీ చేసుకోవాలని చెప్పారు.

ప్రోత్సాహం అంతగా లేదు

దారా రత్నం, కౌలురైతు, అన్నవరం, గ్రామం రొంపిచర్ల మండలం.



సాగుపై మక్కువతో కొద్దిపాటి భూమికి తోడు మరికొంత కౌలుకు తీసుకొని బోరు ఏర్పాటు చేసి ఎకరంన్నరలో బంతి, చామంతి, గులాబీ పూలతో పాటు కూరగాయలు సాగు చేస్తున్నాను. ఉపాధి హామీ ద్వారా రాయితీలు అని ప్రచారమే కానీ అధికారులను సంప్రదించినా పట్టించుకున్నవారు లేరని అన్నారు. రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తే సాగు విస్తీర్ణం పెంచాలని ఉంది. రాయితీలు ఇవ్వడం ద్వారా నష్టాలను అధిగమించడంతో పాటు వినియోగదారులకు అందుబాటు ధరలకు విక్రయించేందుకు అవకాశం ఉంటుంది.

నకిలీ ఇంటి పట్టాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి - క్రోసూరు

నకిలీ ఇంటి పట్టాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్సీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గార్లపాటి దాసు కోరారు. ఈ మేరకు తహసీల్దార్‌కు మంగళవారం వినతి పత్రం అందించారు. క్రోసూరు గ్రామ సర్వే నంబర్ 552లో చిలక మరియమ్మ పేరుతో ఉన్నదాన్ని ఏప్రిల్ 2000లో దుగ్గి మరియమ్మ పేరుతో ప్లాట్ నంబర్ 255ఎ గా సృష్టించారని తెలిపారు. దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేశామని, ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యుత్ కార్యాలయంలో ఎస్ఇ తనిఖీ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

స్థానిక విద్యుత్ సబ్ డివిజన్‌ను జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ పత్తిపాటి విజయ్‌కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. విద్యుత్ సరఫరా, ఎల్టి డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ స్కెచస్ తదితర అంశాలపై సమీక్షించారు. 33-11కెవి కొండమోడు సబ్ స్టేషన్ పరిశీలించారు. విద్యుత్ బిల్లులు వసూలు, బకాయిలు, సోలార్ పిఎం సూర్యఘర్‌పై సమీక్షించారు. సమీక్షలో మాచర్ల డివిజన్ నోడల్ అధికారి సింగయ్య, సబ్ డివిజన్ పరిధిలోని సిబ్బంది పాల్గొన్నారు.

హాకీ ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు పెదకూరపాడు జెడ్‌పి విద్యార్థులు

ప్రజాశక్తి - పెదకూరపాడు

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉమ్మడి గుంటూరు జిల్లా హాకీ జట్టుకు ఎంపికైనట్లు పిఇటి నాగరాజు మంగళవారం తెలిపారు. అండర్-19 జట్టుకి ముగ్గురు బాలికలు, బాలురు ఒకరు ఎంపికయ్యారన్నారు. వీరిలో 8వ తరగతి చదువుతున్న షేక్ అసిఫా, త బసమ్, షేక్ సుల్తానా, ఎ.హారిక, షేక్ ఇమాంస ఉన్నారని తెలిపారు. వీరు ఈనెల 16వ తేదీ నుండి కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. హెచ్ఎం కె.వి రమణ మాట్లాడుతూ తమ విద్యార్థులు రెండేళ్లుగా వరుసగా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. తాజాగా ఎంపికైన వారిని అభినందించి బాగా రాణించాలని ఆకాంక్షించారు.

శాంతిభద్రతలపై వైసిపి తప్పుడు ప్రచారం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వినుకొండ : రాష్ట్రంలో శాంతిభద్రతలపై జగన్, ఆయన పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన జారీ చేశారు. వైసిపి పాలనలో ప్రజాస్వామ్య హక్కుల్ని ఎలా ఖూనీ చేశారో మరిచిపోయారా అని ప్రశ్నించారు. ఇసుక అక్రమాలపై ప్రశ్నిస్తే పోలీస్ స్టేషన్‌లలోనే శిరోముండనాలు, మాస్క్ అడిగిన పాపానికి కర్కశంగా రెక్కలు విరిచికట్టడం, లాకప్‌ల్లో పెట్టి కొట్టి చంపడం.. వంటివి చేశారని విమర్శించారు. సోషల్ మీడియాలో, ఆన్‌లైన్‌లో విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్న వాళ్లను ఏం చేయాలో చెప్పాలని నిలదీశారు. రౌడీలను, తప్పుడు ప్రచారాలు చేస్తున్నా వారిని అరెస్టు చేస్తే ఇప్పుడు తప్పుబట్టిన వాళ్లే గతంలో జీవో-1 తో ప్రజాస్వామ్యాన్ని హత్య చేయాలని కుట్ర పన్నారని విమర్శించారు. జగన్ తప్పుల కారణంగా నాటి డీజీపీ సహా పోలీసు బాసులు కోర్టు మెట్లెక్కడాన్నీ అంతా గమనించారని పేర్కొన్నారు.

జిఎంసి ఏఈ, శానిటేషన్ కార్యదర్శి సస్పెన్షన్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన ఏఈ నాగవేణిని విధుల నుండి సస్పెండ్ చేసి ఈఎన్‌సికి సిఫార్స్ చేయాలని నగర కమిషనర్ ఎస్ఈని ఆదేశించారు. అలాగే ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యవైఖరి ప్రదర్శిస్తున్నారని స్థానికుల ఫిర్యాదు మేరకు బొంతపాడు (194 వార్డ్ సచివాలయం) శానిటేషన్ కార్యదర్శి బి.బోడెయ్యను సస్పెండ్ చేయాలని సిఎంఓ హెచ్‌ని ఆదేశించారు. మంగళవారం కమిషనర్ కెవిపి కాలనీ, అంకిరెడ్డిపాలెం, చౌడవరం, బుడంపాడు, బొంత పాడు ప్రాంతాల్లో అంగన్వాడీ సెంటర్లలో మౌలిక వసతుల ఏర్పాటు, సంజీవయ్య నగర్ గేటు దగ్గర త్రాగునీటి ప్రధాన పైప్‌లైన్ ఇంటర్ కనెక్షన్, లీకులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు తొలుత కెవిపి కాలనీ కెఎస్‌ఆర్టీ హైస్కూల్లోని అంగన్వాడీ కేంద్రంలో మరుగుదొడ్లు, నీటి సౌకర్యం కల్పనపై నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసి సంబంధిత ఏఈ నాగవేణిని సస్పెండ్ చేయాలని ఆదేశించారు. అంకిరెడ్డిపాలెంలోని అంగన్వాడీ కేంద్రంలో మరుగుదొడ్ల నిర్మాణం వెంటనే ప్రారంభించాలని, అంగన్‌వాడీకేంద్రం పక్కన స్థానికులకు అనువుగా లైబ్రరీ నిర్మాణానికి, ఎస్సీ కాలనీ శ్మశానంకు ప్రహరీ నిర్మాణంకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఏఈని ఆదేశించారు. అలాగే చౌడవరం, బుడంపాడు, బొంతపాడు ప్రాంతాల్లోని కేంద్రాల్లో కూడా పనులను ఈ నెల 15 నాటికి పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శివనాగ రాజు కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి, ప్రతిరోజు వస్తున్న అవుట్ పేషెంట్ వివరాలను రిజిస్టర్‌లో తనిఖీ చేసి, స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. సంజీవయ్య నగర్ రైల్వే గేటు దగ్గర పైప్ లైన్ లీకు, సుదీర్ఘ కాలం నుండి పెండింగ్‌లో ఉన్న ఇంటర్ కనెక్షన్ పనులను పరిశీలించి, తాగునీటి సరఫరా పనులను యుద్ధప్రాతి పదికన చేపట్టాలన్నారు. ఇంటర్ కనెక్షన్ పనుల జాప్యంపై ఇంజినీరింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని, స్థానిక చర్చి పెద్దలతో చర్చించి, వారు అంగీకరించినందున

అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కమిషనర్

చర్చి పక్కగా పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. పనులకు టెండర్ పొందిన కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ ఇంటర్ కనెక్షన్ పనులు పూర్తి అయితే లీకుల సమస్య తీర డంతో పాటు గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి సమ గ్రంగా నీటిని అందించడానికి వీలు కల్గుతుందని, పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. పర్యటనలో ఈఈ సుందర్రామిరెడ్డి, డిఈఈలు సతీష్, కళ్యాణరావు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటి యు రాజధాని డివిజన్ కార్యదర్శి భాగ్యరాజు

18న గుంటూరులో ఆశాల నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి - తుళ్లూరు

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ ఈనెల 18న జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు కోరారు. ఆశా డే సందర్భంగా తుళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం ఆశా వర్కర్లను ఉద్దేశించి భాగ్యరాజు మాట్లాడారు. ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కావాలని, కనీస వేతనం అమలు చేయాలని, 62 సంవత్సరాలు రిటైర్మెంట్ వయస్సును పెంచాలని, రిటైర్మెంట్ సమయంలో బెనిఫిట్స్ అందించాలని,సెలవు దినాలు ఇవ్వాలని అన్నారు. ఆశాల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 18న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఆశాలు తప్పనిసరిగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వైద్యాధికారి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు.

పారిశుధ్య కార్మికులపై కక్ష సాధింపు నిలిపేయాలి : సిఐటియు

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులపై రాజకీయ కక్ష సాధింపు చర్యలను వెంటనే నిలిపివేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య అన్నారు. మంగళవారం రాత్రి మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల విస్తృత సమావేశం జరిగింది. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి యూనియన్ అధ్యక్షురాలు కే వెంగమ్మ అధ్యక్షత వహించారు. చంగయ్య తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న కార్మికులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టారని విమర్శించారు. రాజకీయ వేధింపులను వెంటనే నిలిపివేయాలని, తొలగించిన కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు భద్రత కల్పించడానికి అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి, తాడేపల్లి రూరల్ మండలం సిఐటియు కార్యదర్శి డి వెంకట్ రెడ్డి, తాడేపల్లి పట్టణ సిఐటియు నాయకులు బీ వెంకటేశ్వరావు, మంగళగిరి యూనియన్ నాయకులు పార్వతి, పి పూర్ణ, అంజి, తాడేపల్లి యూనియన్ నాయకులు డేవిడ్, కామాక్షి, కే కోటేశ్వరి, ఎం శ్రీను, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న ఎస్ ఎస్ చంగయ్య

అంజిరెడ్డి కాలనీలో నీటి కష్టాలు

ప్రజాశక్తి-తాడేపల్లి : పట్టణం లోని కృష్ణా కెనాల్ జంక్షన్ సమీపంలో ఉన్న అంజిరెడ్డి కాలనీలో చలి కాలంలో నీటి కష్టాలు మొదల య్యాయి. ఎప్పుడు తమ ఇళ్లలోకి మంచినీరు వస్తుందో, రాదు తెలియని పరిస్థితి నెలకొని ఉందని స్థాని కులు వాపోతున్నారు. అనేకసార్లు అధికారుల దృష్టికి తీసు కెళ్లినా తమ సమస్య పరిష్కారం కాలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాగటానికి కాదు వాడుకోటానికి కూడా నీరు కరువైందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఖాళీ బిందెలతో తమ ఇళ్ళ ముందు నిలబడి మహిళలు నిరసన వ్యక్తం చేశారు. సంబం ధిత ఇంజనీరింగ్ అధికారులు ఇప్పటికైనా స్పందించి అంజిరెడ్డి కాలనీ మంచినీటి సమస్యను తీర్చాలని కోరుతున్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలోని 16 వార్డుకు చెందిన గోలి సతీష్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ అందజేశారు. స్పందించిన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.9880 చెక్కు అందజేశారు. పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో మంది పేదవారికి ఉప యోగపడుతుందని చెప్పారు. పట్టణ కార్యదర్శి ధాం౦దాసు నాయకులు జి నాగేశ్వరరావు, ఎం నవీన్, రాజా పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై నిర్మల ఫార్మసీ విద్యార్థుల అవగాహన

ప్రజాశక్తి మంగళగిరి

విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా నిర్మల కాలేజీ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం మంగళవారం మంగళగిరి పట్టణంలోని గౌతమ్ బుద్ధ రోడ్ లోని కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిర్వహించారు. అవినీతిరహిత సమాజంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని విద్యార్థులు పిలుపు నిచ్చారు. చైతన్య గోదావరి బ్యాంక్ వారి సహకారంతో ఫార్మ సీ విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ మోసాలపై ప్రజలకు అర్థమయ్యేలా నాటక ప్రదర్శన ఇచ్చారు.

వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ చైర్‌పర్సన్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పురపాలక సంఘం పరిధిలో 3, 4 వార్డుల్లో మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక పర్యటించారు. మున్సిపల్, ఆరోగ్య శాఖ అధికారులతో కలసి పురపాలికల్లో ఎక్కడికక్కడ తిష్ఠ వేసిన పారిశుధ్య సమస్య లను చక్కదిద్దారు. వార్డుల్లో శానిటేషన్ వర్క్స్ పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పారిశుధ్య కార్మికులతో కాల్వల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారాలను తొలిగించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆవుల కోటయ్య, అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి, డాక్టర్ హెలెన్ నిర్మల, అసిస్టెంట్ ఇంజనీరు సూరిబాబు పాల్గొన్నారు.

రేపు విట్‌కు నారా లోకేష్

ప్రజాశక్తి - తుళ్లూరు : గురువారం అమరావతిలోని విఐటి విశ్వవిద్యాలయంలో ఇంటర్నేషనల్ హైయర్ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానవ వనరుల అభివృద్ధి, ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ హాజ రవు తారని విశ్వవిద్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదలయ్యింది

రోడ్డు నాణ్యత పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి దుగ్గిరాల : మండల కేంద్రం దుగ్గిరాల గ్రామంలో పాతలాకుల నుండి క్రొత్త లాకుల వరకు ఉన్న ప్రధాన రహదారిని మంగళవారం క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరిశీలించారు. ఇటీవల ఈ రోడ్డుపై కంకర సిమెంట్ వేసి రోడ్డు రోలర్‌తో రోలింగ్ చేశారు. ఆర్ అండ్‌బి డిఇ రాజేంద్ర నాయుడు మాట్లాడుతూ నాణ్యతను పరిశీలి ంచిన అనంతరం త్వరలో తారురోడ్డు నిర్మాణం చేపడతా మన్నారు.

సోషల్ మీడియా కన్వీనర్ అరెస్టుకు ఖండన

ప్రజాశక్తి-తాడేపల్లి : వైసిపి గుంటూరు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మేక వెంకట్రామిరెడ్డిని తాడేపల్లి పోలీసులు అదుపులోకి తీసుకోవటం ఆ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర వింగ్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ దొడ్డ అంజిరెడ్డి తీవ్రంగా ఖండించారు. తాడేపల్లి పోలీస్ స్టేషన్‌కు ఎంటిఎంసి వైసిపి కన్వీనర్ దొంతి రెడ్డి వేమారెడ్డి, పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి, తమ కార్యకర్తను వెంటనే విడుదల చేయాలని కోరారు. స్టేషన్ బెయిలు మంజూరు చేసి తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణ్రామ్ వెంకటరామిరెడ్డిని విడుదల చేశారు.

గుండెపోటుతో విఆర్‌ఒ కన్నుమూత

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి, దుగ్గిరాల మండలాల్లో విఆర్‌ఓ గా విధులు నిర్వహించిన షేక్ మస్తాన్(53) గుండె పోటుతో మృతి చెందారు. ప్రస్తుతం వేమూరు మండలం రెవెన్యూ కార్యాల యంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ మంగళ ౦వారం ఉదయం కొలకలూరు తన నివాసంలో మృతి చెందారు. వేమూరు, తెనాలి మండలాల తాశీల్దార్లు బి సుశీల, గోపాలకృష్ణ, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మస్తాన్‌కు భార్య, కుమారుడు ఉన్నారు. అంత్యక్రియలు బుధవారం ఉదయం 10 గంటలకు కొలకలూరులో జరుగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

డిఎస్‌సి ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

డిఎస్‌సి-2024 రిక్రూట్‌మెంట్‌కు ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ పరీక్షలకు అర్హులైన బిసి, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు బిసి స్టడీసర్కిల్ డైరెక్టర్ కె.మయూరి ఒక ప్రకటనలో తెలిపారు. 200 మందికి రెండు నెలలపాటు ఉచిత శిక్షణ, స్టైఫండ్, స్టడీ మెటీరియల్ ఇస్తామన్నారు. టెట్ క్వాలిఫై అయిన అభ్యర్థులు మాత్రమే శిక్షణకు అర్హులని తెలిపారు. టిటిసి మార్కులు, డిఇడి, బిఇడిలో వచ్చిన మార్కుల మెరిట్ ప్రకారం అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు. గతంలో ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. కావున అభ్యర్థులు బయోడేటా, టెన్త్, టిడిసి/బిఇడి మార్కుల లిస్టు, టెట్ మార్కుల లిస్టు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రం(తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.1లక్ష లోపు ఉండాలి), ఆధార్, బ్యాంక్ పాస్ పుస్తకం జిరాక్స్, రెండు పాస్‌ఫోటో సైజు ఫొటోలు జత చేసి ఈనెల 10వ తేదీలోగా గుంటూరు, రాజాగారి తోటలోని బిసి స్టడీ సర్కిల్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఇతర వివరాలకు 0863-2358071 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

విద్యార్థిని ధనాల ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వెయిట్ లిఫ్టింగ్‌లో కెఎస్‌ఎంకు కాంస్య పతకం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

అక్టోబర్ 2 నుంచి 4 వరకు తెనాలి కెఎస్‌ఎం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అంతర జిల్లాల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థి ధనాల 81 కేజీలు బాలికల విభాగంలో కాంస్య పత కం సాధించడంతో పాటు 8 మంది విద్యార్థులకు వివిధ కేటగిరిలో రాష్ట్రస్థాయి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు లభించా యని కొత్తపేట బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపా ధ్యాయులు సిహెచ్ సుందరరావు తెలియజేశారు. మంగళ వారం పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన అభి నందన సభలో వివరాలు వెల్లడించారు. 40 కేజీల విభాగంలో మునిపల్లి వర్షిత ప్రియ, బాణావత్ ఇంద్ర నాయక్, 55 కేజీల విభాగంలో పాలపర్తి లక్ష్మీ ప్రసన్న, వై తరుణ్, 64 కేజీల కేటగిరీలో ఎస్కె అస్మా బేగం, 67 కేజీల కేటగిరిలో లీల నాగేంద్రబాబు, 89 కేజీల కేటగిరీలో దమ్ము తేజ, 102 కేజీల ప్లస్ కేటగిరిలో స్వామి నాయక్ పాల్గొన్నారు. విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు టి ప్రసాద కుమారి, కొడాలి గోవర్ధన, పాఠశాల ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

కల్లూరి తులశమ్మ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : పెదరావురులో నూతనంగా ఏర్పాటు చేసిన స్వాతంత్ర సమర యోధురాలు కల్లూరి తులశమ్మ విగ్రహాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం తులశమ్మ స్మృతి సంచికను ఆవిష్కరించారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న తులశమ్మ విగ్రహాన్ని తెనాలిలో ఆవిష్కరించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, సర్పంచ్ కాకి రమాదేవి, ప్రముఖ వైద్యులు పాటిబండ్ల దక్షిణామూర్తి తదితరులు పాల్గున్నారు.

ఆస్పత్రి ఎదుట రోగి బంధువుల ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : ఆస్పత్రిలో సరైన చికిత్స అందించకుండా రూ.లక్షల్లో సొమ్ములు డిమాండ్ చేస్తున్నారని ఆరోపిస్తూ మంగళశారం సాయంత్రం గుంటూరు కొత్తపేటలోని సురక్ష ఆస్పత్రి ఎదుట ఒక రోగి బంధువులు బైఠాయించి ధర్నా చేశారు. క్రోసూరు మండలం నాగవరం గ్రామానికి చెందిన పులిబండ్ల లక్ష్మణరావు లివర్ ఇన్‌ఫెక్షన్‌తో ఆస్పత్రిలో చేరగా ఐదు రోజులుగా రూ.3లక్షలు వసూలు చేశారని, మందుల కోసం రూ.50వేలు తీసుకున్నా ఇంత వరకు రోగి పరిస్థితి మెరుగుపడలేదని అతని బంధువులు ఆరోపించారు. తాము వేరే ఆస్పత్రికి వెళతామంటే ఇంకా ఎక్కువ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ధర్నా సమాచారం తెలుసుకున్న కొత్తపేట సిఐ వీరయ్య ఘటన స్థలానికి చేరుకుని బాధితులతో మాట్లాడారు.

బిసిలకు ప్రాధాన్యమివ్వాలి : జూపూడి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : రాష్ట్రంలో బిసిల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నామినేటెడ్, ఎమ్మెల్సీ పోస్టుల్లో వెనుకబడిన తరగతులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర రజక జనసేవ సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిసిలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలన్నారు. అలాగే బిసిల్లో అనాదిగా అన్యాయంకు గురవుతున్న రజకులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వైసిపి ప్రభుత్వ హయంలో రజకులకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల ఆ పార్టీ ఘోరంగా ఓడిపోయిందన్నారు. దేవాలయాల్లో నాయిబ్రాహ్మణకులకు ప్రాతినిధ్యం కల్పించాలన్నారు.

సర్టిఫికెట్లు అందుకున్న ఆర్‌విఆర్ ఎన్‌సిసి విద్యార్థినులు

ఆర్‌విఆర్ ఎన్‌సిసి క్యాడెట్లకు 'బి' సర్టిఫికెట్లు ప్రదానం

ప్రజాశక్తి-గుంటూరు

దేశ రక్షణలో, సామాజిక సేవలో పురుషులతో సమానంగా మహిళా ఎన్‌సిసి విద్యార్థినుల చురుకైన పాత్ర దేశభక్తికి సూచిక అని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ కె.జగదీష్ మద్దినేని పేర్కొన్నారు. 10-ఆంధ్రా గరల్స్ బెటాలియన్ ద్వారా ఇటీవల జరిగిన ఎన్‌సిసి బాలికల విభాగం సర్టిఫికెట్ బి పరీక్షల్లో ఉత్తీర్ణులై మంచి ఫలితాలు సాధించిన 16 మంది ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి విద్యార్థినులను మంగళవారం కళాశాల యాజమాన్యం అభినందించి, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. విద్యతోపాటు ఎన్‌సిసిలో బాలికలు శిక్షణ పొందటం ద్వారా వారిలో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యంతోపాటు ఆత్మరక్షణ పొందే విధంగా తయారవడమే కాకుండా సామాజిక బాధ్యత కలిగిన పౌరులుగా సమాజంలో గుర్తింపు పొందుతారని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, హవల్దార్ ఆసిఫ్ సైద్, కళాశాల ఎన్‌సిసి బాలికల విభాగం ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఉషక్రాంతి పాల్గొన్నారు.

చిప్స్ కాలేజీలో వర్క్‌షాప్‌నకు హాజరైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

చిప్స్ ఫార్మసీలో ఎనలైటికా వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు

చేబ్రోలు ఫార్మసీ కాలేజిలో మంగళవారం డ్రగ్ టెస్టింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎనలైటికా వర్క్‌షాప్ నిర్వహించారు.వర్క్‌షాప్‌లో కళాశాలలో డ్రగ్ టెస్టింగ్ లేబరేటరీలో ఉన్న ఎనలైటికల్ ఇన్‌స్ట్రూమెంట్స్ గురించి వరించారు. జెకెసి కాలేజి నుండి దాదాపు 200 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు చిప్స్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర తెలియజేశారు. లేబరేటరీలో ఉన్న హై ప్రెజర్ లిక్విడ్ క్రమాటోగ్రఫీ, గ్యాస్ లిక్విడ్ క్రోమోటోగ్రఫీ, ఆల్ట్రావైలెట్, హిమాటో ఎనలైజర్, ఇతర ఇన్‌స్ట్రూమెంట్స్ గురించి విద్యార్థులకు వివరించారు.

టేబుల్ టెన్నిస్‌లో గుంటూరు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

నంద్యాలలో 3, 4 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ స్కూల్ గేమ్స్ క్రీడా పోటీలలో గుంటూరు జిల్లా బిఆర్ స్టేడియంలో శిక్షణ పొందుతున్న పి.మోక్షితారెడ్డి కాంస్యపతకం, గుంటూరు జిల్లా టీం చాంపియన్‌షిప్ మూడవ స్థానం సాధించారని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి తెలిపారు. అలాగే మోక్షితారెడ్డి 17 నుండి 21 వరకూ గుజరాత్‌లో జరిగే జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలలో పాల్గొంటుందన్నారు. క్రీడాకారులను, కోచ్ నరసింహారావును డిఎస్‌డిఒ నరసింహారెడ్డి అభినందించారు.

క్రీడాకారులు, కోచ్‌ను అభినందిస్తున్న డిఎస్‌డిఒ

రేపు తాళ్లాయపాలెంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు - ఏర్పాట్లును పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం మందడం శివారు గ్రామం తాళ్లాయ పాలెంకు గురువారం సిఎం చంద్రబాబు రానున్నారు. తాళ్లాయపాలెంలో కృష్ణానదికి సమీపంలో విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఆయన ప్రారంభిస్తారు. ఏర్పాట్లను రాష్ట్ర విద్యుత్ శాఖ కార్యదర్శి కె విజయానంద్, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, ట్రాన్స్‌కో జెఎండి కీర్తీ చేకూరి, ఇతర అధికారులు మంగళ వారం పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై చేపట్ట వలసిన చర్యలను అధికారులకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సూచి ంచారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మీడియాతో మాట్లా డుతూ తాళ్లాయపాలెంలో ఈ నెల 7న ఉదయం 11 గంటలకు ముఖ్య మంత్రి సబ్ స్టేషన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ట్రాన్స్‌కో ద్వారా ఏర్పాటు చేసిన 400/220 కే.వి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం అనంతరం ఇతర జిల్లాలకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనులను ఇక్కడి నుండి వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు వివరించారు. ఈ సందర్బంగా ట్రాన్స్కో వారి ద్వారా ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. సిఆర్‌డిఎ పరిధిలో భవి ష్యత్తు అవసరాలకు కూడా తగినట్లుగా 400/2 20 కే.వి సబ్ స్టేషన్‌ను జిఐ ఎస్ పద్ధతిలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలి పారు. కార్యక్రమ ఏర్పాట్లను ట్రాన్స్కో అధికా రులతో పాటు జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చేపడు తున్నట్లు తెలుపుతూ బుధ వారం సాయంత్రం లోపు పనులన్ని పూర్తి చేసి ట్రైల్ రన్ కూడా నిర్వహించడం జరుగుతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ జగన్నాధ్, ఎంటిఎంసి కమిషనర్ అలీం బాష, గుంటూరు ఆర్డిఓ కే.శ్రీని వాసరావు, ఎం పిడిఒ శిల్ప , తహశీల్దార్ సుజాత పాల్గొన్నారు.

ఏర్పాట్లును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ , ట్రాన్స్‌కో జెఎండి తదితరులు

ఏర్పాట్లు ముమ్మరం

తాళ్లాయపాలెంలో విద్యుత్ సబ్ స్టేషన్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు ముమ్మర మయ్యాయి. విద్యుత్ సబ్ స్టేషన్ కు వెళ్ళు మార్గంలో రోడ్లను మరమ్మత్తులు చేస్తున్నారు. పరిసరాలను పరిశు భ్రంగా ఉంచేందుకు కార్మికులు ట్రాక్టర్లతో చెత్త, ఇతర వ్యర్థాలను తొలగిస్తున్నారు. సబ్ స్టేషన్ వద్ద భూమిని చదును చేస్తున్నారు.

జెబిసితో రోడ్డు మరమ్మతులు

సభా ప్రాంగణం నిర్మాణ ఏర్పాట్లలో కార్మికులు

ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మొద్దు

దీపం పథకంలో ఇంటింటికీ సిలిండర్ పంపిణీ చేసిన మంత్రి మనోహర్ - అదనపు సమాచారానికి 1967 టోల్‌ఫ్రీ నంబరు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రాష్ట్రంలో ప్రతికూల ఆర్థిక పరిస్థితులు నెలకున్నా ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలనే సదుద్దేశంతో ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. స్థానిక యడ్ల లింగయ్య కాలనీ, బాలాజీరావుపేట ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన దీపం-2 పథకం కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలెం డర్లను పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులుకు, అధికారులకు స్వయంగా మంత్రి మనోహర్ టీ కాచి అందజేశారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా దీపం-2 పథకం ద్వారా సిలిండర్లు పంపిణి చేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి రూ. 13 వేల కోట్లు అదనపు భారంతో దీపం పథకం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఒక రోజుకు సగటున 3.5 నుండి 4 లక్షలు గ్యాస్ సిలిండర్లు డెలివరీ అయ్యేవిధంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న అపోహలు, అబద్ధపు ప్రచారాలను నమ్మొద్దన్నారు. అర్హత కల్గిన ప్రతి కుటుంబానికి గ్యాస్ సిలెండర్ పంపిణీ చేస్తామన్నారు. నవంబర్ నుంచి మార్చి 31 లోపు సిలెండర్లు బుక్ చేసుకోవచ్చన్నారు. సిలెండర్ బుకింగ్‌నకు చెల్లించిన నగదును తిరిగి 24 గంటల్లో లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేస్తామన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ద్వారా రూ 894 కోట్లు దీపం-2 పథకానికి ముందుగా చెల్లించిందని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 17 లక్షలు బుకింగ్స్ జరిగాయన్నారు. యాక్టివ్ గ్యాస్ కనెక్షన్, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ ఉన్న ప్రతి ఒక్క వినియోగదారులు ప్రభుత్వం ప్రకటించిన మూడు ఉచిత సిలిండర్ల పథకానికి అర్హులని అన్నారు. అదనపు సమాచారాన్ని జిల్లా కలెక్టర్ ప్రవేశపెట్టిన టోల్ ఫ్రీ నంబరు 1967 సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ, మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న, తహశీల్దార్ కెవి గోపాలకష్ణ, డిఎస్ఒ కోమలి పద్మ, సిఎస్‌డిటి మూర్తి, 31వ వార్డు కౌన్సిలర్ మానసా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుని ఇంట్లో స్వయంగా టీ కాస్తున్న మంత్రి మనోహర్

సమయపాలనే విజయానికి తొలి మెట్టు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక పట్టాభిపురంలోని టిజెపియస్ కళాశాలలో మంగళవారం డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో మనస్తత్వ శాస్త్రనిపుణులు డాక్టర్ తిరివీధి వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు జీవితం లో విజయ వంతంగా రాణించాలంటే సమయ పాలన తప్పనిసరిగా ఉండాలని, నేటి సాంకేతికతను విద్యార్థులు తమ అభివద్ధికి వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థి తనను ఏవిధంగా అభివద్ధి చేసుకోవాలి, సమయ పాలన ప్రణాళిక, వత్తిడిలో వున్నప్పుడు ఏవిధంగా సమస్యను పరిష్కరించాలి, స్పష్ట మైనలక్ష్యం ఎలా ఉంటుంది, జీవితాన్ని సంతోషంగా ఎలా గడపాలి, పిల్లలకు తల్లి తండ్రుల బాధ్యత గురించి తదితర అంశాలను వివరించారు.కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ కె.వి.బ్రహ్మం, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ యస్.అనితాదేవి, చార్టర్ జిల్లా కన్వీనర్ ఏ.యన్. రంగరత్నశ్రీ, వాసవి జాగతి క్లబ్ అధ్యక్షులు ఏ.సూర్యరాఘవేంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ భానుమురళి, డాక్టర్ జె.వి.సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వేణుగోపాల్

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

పేరేచర్ల లేఔట్‌ను సందర్శించిన కమిషనర్, అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు

హౌసింగ్ లేఅవుట్లలో ఇళ్ళ నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు వేగవంతం చేసి, డిసంబర్‌లో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ఇళ్లు పూర్తి చేసి లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేసేలా హౌసింగ్, జిఎంసి అధికారులు ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం పేరేచర్ల లేఅవుట్‌ను సందర్శించి హౌసింగ్ పిడి, ఇంజినీరింగ్, ఇతర అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత లేఅవుట్‌లో కాంట్రాక్టర్ల వారీగా ఇళ్ళ నిర్మాణం ఏమేరకు పూర్తి అయ్యింది, గ్రౌండ్ లెవల్ ఎన్ని ఉన్నాయి, మౌలిక వసతులు, బిల్లుల చెల్లింపు, ఇసుక, సిమెంట్, ఇనుము లభ్యత తదితర అంశాలను అధికారులను, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయటానికి అవసరమైన కార్మికుల్ని కాంట్రాక్టర్లు సిద్ధం చేసుకోవాలన్నారు. లేఅవుట్‌ల వారీగా ఎప్పటికప్పుడు పురోగతిపై నివేదిక ఇవ్వాలన్నారు. లబ్దిదారుల జియోట్యాగ్‌ని సచివాలయాల వారీగా లిస్టు తీసుకొని నోడల్ అధికారులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో హౌసింగ్ పీడీ ప్రసాద్, ఈఈ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.